సంపుటి: 1 | సంచిక: 160 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in సోమవారం, 09 జనవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

12 నుంచి సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన

- కలెక్టరేట్ ఆఫీసును పరిశీలించిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్
- ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లకు ప్రారంభోత్సవం

కొత్తగూడెం, జనవరి 8 (యదార్థ వాది) :సీఎం కేసీఆర్ ఈ నెల 12నుంచి జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు.మూడు జిల్లాల్లో కొత్తగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్లకు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ నెల 12న ఉదయం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటన ఉంటుంది.అక్కడి కొత్తగా నిర్మించిన మిగతా 2లో..

వార్తల మీద విశ్వాసం పోతుంది

- 9 ఏళ్లలో ఒక్కసారైనా మీడియా సమావేశం నిర్వహించని మోడీ
- తెలంగాణకు వ్యతిరేకంగా వార్తలు రాస్తూ కొందరు బద్నాం చేస్తున్నారు
- విలేకరుల సంక్షేమానికి రాష్ట్రం వంద కోట్లు కేటాయించింది
- కేంద్రం సైతం విలేకరుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర సభలో ఎమ్మెల్సీ కవిత

2లో..

'మైలాన్'లో అగ్నిప్రమాదం..
ముగ్గురు కార్మికుల మృతి

- ఆసుపత్రికి తరలించకుండా కాలయాపన
- పరిశ్రమ ముందు కార్మికులు, కుటుంబ సభ్యులు ఆందోళన

పటాన్ చెరు,జనవరి 8 (యదార్థవాది) మైలాన్ పరిశ్రమలో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. పరిశ్రమ యజమాన్యం ఉదయం కార్మికులు అగ్ని ప్రమాదంలో గాయపడితే ఆసుపత్రికి తరలించకుండా బయట ఫైర్ స్టేషన్ సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేసారని పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పరిశ్రమ ముందు అయితే యజమాన్యం పరిశ్రమల కార్మికులకు ఇన్సూరెన్స్ ఉందని అందిస్తామని చెప్పడంతో తోటి కార్మికులు చనిపోయిన కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచారు. రెండు గంటలకు నడుస్తున్న షిఫ్ట్ ను బంద్ చేసి తోటి మిగతా 2లో..

ప్రజల ప్రాణాల కంటే ప్యాకేజీనే గొప్పదా?

- చంద్రబాబుతో పవన్ భేటీపై రోజా స్పందన
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వైసీపీ మంత్రులు

హైదరాబాద్ జనవరి 8 (యదార్థవాది) హైదరాబాదులో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ మధ్య భేటీ జరగడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది. దీనిపై మంత్రి రోజా స్పందించారు. విశాఖలో జనసేన కార్యకర్తలు మంత్రులపై దాడి చేస్తే చంద్రబాబు వెళ్లి పవన్ ను పరామర్శిస్తాడని... చంద్రబాబు 11 మందిని చంపితే పవన్ కల్యాణ్ వెళ్లి చంద్రబాబును పరామర్శిస్తాడని రోజా విమర్శించారు. వీళ్ల దృష్టిలో ప్రాణాల కంటే ప్యాకేజీనే గొప్పదా..! మిగతా 2లో..

చంద్రబాబుతో పవన్ భేటీ

ఇరువురు నేతల మధ్య సుదీర్ఘ సమావేశం

చంద్రబాబుకు సంఘీభావం తెలిపిన పవన్.. పొత్తులకు ఇంకా సమయం ఉందన్న నేతలు

ప్రస్తుతం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామన్న ఇరువరు నేతలు

హైదరాబాద్ జనవరి 8 (యదార్థవాది) టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేనాని పవన్ కల్యాణ్ భేటీ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ భేటీలో చంద్రబాబు పవన్ రెండున్నర గంటలపాటు సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకొచ్చాయి. భేటీ అనంతరం చంద్రబాబు పవన్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇరువురు నేతలు మండిపడ్డారు. రోడ్లపై బహిరంగ సభలు రోడ్ షోలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో నంబర్ 1ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కందుకూరు, గుంటూరు ఘటనలు వైసీపీ కుట్ర.. అమలు చేసింది పోలీసులు. చంద్రబాబు

జీవో నెం.1 తీసుకొచ్చిన తర్వాత కుప్పంలో చేసిన అరాచకాలపై సంఘీభావం తెలిపేందుకు పవన్ కల్యాణ్ ఇవాళ తన ఇంటికి వచ్చారని టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. అందుకు పవన్ కల్యాణ్ కు మనస్ఫూర్తిగా అభినందనలు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వివరించారు. ఇవాళ ప్రజాస్వామ్యంలో జరగరానివి జరుగుతున్నాయని చంద్రబాబు విమర్శించారు. పవన్ కల్యాణ్ విశాఖ వెళితే వాహనంలోంచి దిగకూడదు అభివాదం చేయకూడదు రూమును వదిలి బయటకు రాకూడదు, ఇక్కడినుంచి మీరు వెళ్లిపోవాలి, ఇక్కడ ఉండడానికే వీల్లేదు అంటూ అనేక రకాల ఆంక్షలు విధించి హింసించారని తెలిపారు. ఇప్పటంలో సభకు ప్రభుత్వం స్థలం ఇవ్వకపోతే గ్రామస్తులే ఇచ్చారని, దాంతో అక్కడ కూల్చివేతలు చేపట్టారని చంద్రబాబు ఆరోపించారు. గ్రామస్తులకు సంఘీభావం తెలిపేందుకు పవన్ కల్యాణ్ ఇప్పటం వెళితే, మీరు కారెక్కకూడదు, కాళ్లో తిరగకూడదు అంటూ ఎన్ని ఆంక్షలు పెట్టాలో అన్ని ఆంక్షలు పెట్టి వేధించారని మిగతా 2లో..

రాజకీయాల్లోకి జూ.ఎన్టీఆర్
ఇప్పట్లో రాకపోవచ్చు

లోకేశ్ నాయకత్వాన్ని ఆయన అంగీకరించరు.. తిరుమలలో లక్ష్మీపార్వతి

తిరుమల జనవరి 8 (యదార్థవాది) కొడుకు, కోడలుతో తిరుమల విచ్చేసిన లక్ష్మీపార్వతి శ్రీవారి దర్శనం తర్వాత మీడియాతో మాట్లాడుతూ టీడీపీలోకి ఎన్టీఆర్ రాకపోవచ్చని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఏపీ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొడుకు, కోడలు సహా తిరుమల విచ్చేసిన ఆమె శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడారు. టీడీపీ, జూనియర్ ఎన్టీఆర్ అంశాలపై లక్ష్మీపార్వతి వ్యాఖ్యలు చేశారు. టీడీపీలోకి ఎన్టీఆర్ వస్తే ఎలా ఉంటుందని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా ఎన్టీఆర్ పార్టీలోకి వచ్చినప్పుడు మాట్లాడితే బాగుంటుందని లక్ష్మీపార్వతి బదులిచ్చారు. తనకు తెలిసినంత వరకు ఎన్టీఆర్ టీడీపీలోకి రావడంలేదని అన్నారు. ఎన్నికల ముందు వీళ్లు చాలా అబద్ధాలు సృష్టిస్తుంటారని, అందులో ఇది ఒకటని పేర్కొన్నారు. ఎందుకంటే, లోకేశ్ నాయకత్వాన్ని సమర్థించడానికి ఎన్టీఆర్ సిద్ధంగా లేరని లక్ష్మీపార్వతి అభిప్రాయపడ్డారు. ఒకవేళ పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఎన్టీఆర్ పార్టీలోకి వస్తాడని భావిస్తున్నానని తెలిపారు.

తెలంగాణకు కేంద్రం ప్యాకేటీ ప్రకటించాలి

కేంద్రానికి మంత్రి కేటీఆర్ లేఖ

హైదరాబాద్ జనవరి 8 (యదార్థవాది) కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్న నేపథ్యంలో, తెలంగాణ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. పట్టణాభివృద్ధికి బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాదుతో సహా పట్టణాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై ప్రతిపాదనలు మిగతా 2లో..

2024లో సీఎంగా లోకేష్

చంద్రబాబుతో పవన్ రూ.1,000 కోట్ల డీల్: కేఏ పాల్

అమరావతి, జనవరి 8 (యదార్థవాది) జనసేన చీఫ్ పవన్ కల్యాణ్.. తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్ర బాబు నాయుడిని మిగతా 2లో..

విషం కలిపారేమో?

పోలీసులు ఇచ్చిన 'టీ'ని నిరాకరించిన అఖిలేష్ యాదవ్

లక్నో, జనవరి 8 (యదార్థవాది) ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పార్టీ కార్యకర్త మనీష్ జగన్ అగర్వాల్‌ను అరెస్ట్ చేయడంతో.. పోలీసుల వైఖరిని నిరసిస్తూఅఖిలేష్ యాదవ్ పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం, పోలీసులు అఖిలేష్ యాదవ్‌కు టీ మిగతా 2లో..

కబ్జాదారుల చేతుల్లో అటవీ భూములు

- తెలంగాణలో 27,68,793,57 హెక్టార్ల అటవీ భూములు
- అటవీశాఖలో 7,53,387,63 ఎకరాల స్థలం కబ్జా
- అటవీ స్థలాల కబ్జాదారులు 27923మంది
- 10306 మందిపై మాత్రమే కేసులు నమోదు
- పచ్చని అడవిని నాశనం చేస్తున్న కబ్జాదారులు
- వివరాలను వెల్లడించిన యూత్ ఫర్ యాంటీ కరప్షన్

హైదరాబాద్ జనవరి 8 (యదార్థవాది) అటవీ భూమి ఎక్కడ ఖాళీగా కన బడితే అక్కడ కబ్జా చేస్తున్నారు. కొంతమంది అధికారులకు అమ్యామ్యాలు ఇస్తూ పట్టాలు కూడా చేయించుకుంటున్నారు. అక్రమార్కులు పచ్చని అడవిని సర్వనాశనం చేస్తూ ఎదారిలా మార్చుతున్నారు. స్థానిక నాయకులకు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు కూడా వత్తాసు పలికేసరికి కబ్జాలు ఇష్టానుసారంగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖకు సంబంధించి మొత్తం ఏఏ జిల్లాలలో ఎన్ని రకాల అటవీ భూములు మిగతా 2లో..

టీఎస్ఆర్టీసీ కొత్త బిజినెస్ నేడే ప్రారంభం

హైదరాబాద్, జనవరి 8 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్తగా మంచినీళ్ల వ్యాపారంలోకి అడుగు పెట్టబోతోంది. కొత్తగా వాటర్ బాటిల్ ను బహిరంగ మార్కెట్ లోకి అందుబాటులోకి తీసుకుని రానుంది. ఈ వాటర్ బాటిల్ పేరు జివా (Ziva). స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ అనేది దీని ట్యాగ్ లైన్. సోమవారం నుంచి ఈ వాటర్ బాటిల్ విక్రయాలను ప్రారంభించనుంది టీఎస్ఆర్టీసీ. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మిగతా 2లో..

పొగమంచు వల్ల ఎదురుగా ఉన్న వాహనాలు కనిపించడంలేదని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. ముందు ప్రయాణిస్తున్న వాహనానికి తగినంత దూరంలో ఉండాలని హెచ్చరించారు. లైన్ మారడం, ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించవద్దని సూచించారు. దట్టమైన పొగమంచు వల్ల రోడ్డు సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకోవడం వైనాలో సాధారణంగా మారింది. ఇటీవల హెనాన్ ప్రొవిన్స్ లోని ఓ బ్రిడ్జిపైన సుమారు 200 వాహనాలు ఒకదానినొకటి ఢీ కొన్నాయి. దీంతో ఒకరు అక్కడికక్కడే చనిపోగా మరికొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. పొగమంచు వల్ల దారి సరిగా కనిపించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు చెప్పారు.

2024లో సీఎంగా లోకేష్

మొదటిపేజీ తరువాయి..

కలుసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ఈ ఉదయం హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు పవన్ కల్యాణ్. కుప్పం పర్యటనలో పోలీసులు ఆయనను అడ్డుకున్న నేపథ్యంలో పరామర్శించారు. కుప్పంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఆరా తీశారు. ఏకాంతంగా వారిద్దరి మధ్య చర్చలు జరిగాయి. ఎన్నికల నేపథ్యంలో.. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న ప్రస్తుత పరిస్థితుల్లో పవన్ కల్యాణ్–చంద్రబాబు భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదివరకు విజయవాడ నొవాటెల్ హోటల్ లో చంద్రబాబు స్వయంగా పవన్ కల్యాణ్ ను కలుసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఇది కాస్తా తెలుగుదేశం–జనసేన పార్టీల మధ్య పొత్తులకు కారణమౌతోందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. ఆ దిశగా పవన్ కల్యాణ్ ఓ అడుగు ముందుకు వేశారని, భారతీయ జనతా పార్టీతో తెగదెంపులు తప్పకపోవచ్చనీ అంటున్నారు.

తెలంగాణకు ప్యాకేజీ ప్రకటించాలి

మొదటిపేజీ తరువాయి..

పంపిన ప్రతిసారీ కేంద్రం నుంచి నిరాశే ఎదురవుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని, అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈసారైనా నిధులు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కేంద్రం సహకారం నిరాకరించిన ప్రతి రంగంలో తెలంగాణ విశేష రీతిలో పురోగతి కనబర్చుతోందని, ఆ విషయాన్ని కేంద్రం ఇస్తున్న అవార్డులు, రివార్డులే చెబుతాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. పట్టణాభివృద్ధికి బీఆర్ఎస్ నిబద్ధతో పనిచేస్తోందని, కేంద్రం ఇకనైనా నిధులు అందిస్తారన్న నమ్మకంతో లేఖ రాస్తున్నామని తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల ప్రాణాల కంటే ప్యాకేజీనే గొప్పదా?

మొదటిపేజీ తరువాయి..

అంటూ రోజా ట్వీట్ చేశారు. ఇదే అంశంపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ కూడా స్పందించారు. బాబూ... జీ హుజూర్... అనడానికే పవన్ కల్యాణ్ నేడు చంద్రబాబు ఇంటికి వెళ్లారని ఎద్దేవా చేశారు. నువ్వు ఎన్ని స్థానాల్లో పోటీ చేయమంటే అన్ని స్థానాల్లో పోటీ చేస్తాను, నువ్వు ఏది చెబితే అది చేస్తాను అని చెప్పడానికే చంద్రబాబు ఇంటికి పవన్ వెళ్లారని వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు, పవన్ భేటీ నేపథ్యంలో మరో మంత్రి జోగి రమేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుద్ధి ఉన్నవాడు ఎవడైనా కందుకూరు, గుంటూరులో చనిపోయిన వారిని పరామర్శిస్తాడు... కానీ చంద్రబాబును పరామర్శించడం ఏంటి? అని ప్రశ్నించారు. "అక్కడ అభం శుభం తెలియని అమాయకులు చనిపోయారు. బాధ్యత ఉన్న రాజకీయనాయకుడైతే బాధితుల వద్దకు వెళ్లి వారికి ధైర్యం ఇవ్వాలి. కానీ కుప్పంలో ధ్రామాలు ఆడిన చంద్రబాబు ఇంటికి వెళ్లారు. చంద్రబాబుకు ఏం జరిగిందని పవన్ ఆయన ఇంటికి వెళ్లాడు?" అని జోగి రమేశ్ నిలదీశారు. సంక్రాంతి ప్యాకేజీ కోసమే పవన్ కల్యాణ్ ఇవాళ చంద్రబాబు ఇంటికి వెళ్లాడని విమర్శించారు. కాగా, చంద్రబాబుతో భేటీ అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో బీఆర్ఎస్ పార్టీ ఎంట్రీని స్వాగతించారు. టీఆర్ఎస్ పార్టీ జాతీయవాదంతో బీఆర్ఎస్ గా మారిందని, ఏ పార్టీ ఎక్కడ్నించి అయినా పోటీ చేయొచ్చని అన్నారు.

మైలాన్ అగ్నిప్రమాదంలో...

ముగ్గురు కార్మికుల మృతి

మొదటిపేజీ తరువాయి..

కార్మికులతో కల్పి పరిశ్రమ ముందు ఆందోళన చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు ఈ సంఘటన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని మైలాన్ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు కార్మికులు మృతిచెందారు. పరిశ్రమలోని వేర్‌హౌస్ లోపల ధ్రావకాన్ని వేరే డ్రమ్ములోకి మారుస్తున్న క్రమంలో స్టాటిక్ ఎనర్జీతో ఫ్లాష్ ఫైర్ రావడంతో అగ్ని ప్రమాదం సంభవించినట్లు బొల్లారం సీఐ సురేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదంలో పశ్చిమ బెంగాల్ కు చెందిన పరితోష్ మెహతా(40),బీహార్ కు చెందిన రంజిత్ కుమార్(27),లోకేశ్వర రావు కాంట్రాక్టు కార్మికులు తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.

కబ్జాదారుల చేతుల్లో అటవీ భూములు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. అందులో ఎన్ని ఏకరాల భూములు అక్రమణకు గురయ్యాయి. అక్రమించిన వారిలో ఎంతమందిపై ఎన్ని కేసులు నమోదు చేశారో పూర్తి వివరాలు ఇవ్వాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నుంచి రాష్ట్ర అటవీశాఖకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశామని చెప్పతూ వారి ఇచ్చిన సమాచారాన్ని సంస్థ పొందర్ రాజేంద్ర పల్నాటి బయటపెట్టారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 27,68,793,57హెక్టార్ల అటవీ భూములు ఉన్నాయని అటవీశాఖ పిఐఓ రామామూర్తి సమాచారం ఇచ్చారు. 2006-07 నుంచి 2021-22 వరకు మొత్తం అటవీశాఖలో 7,53,387,63 ఎకరాల భూమిని కబ్జాదారులు అక్రమంగా అక్రమించారని తెలిపారు. అటవీభూమి అక్రమణలో 27923 మంది పాల్గొనగా అందులో ఇప్పటివరకు 10306 మందిపై కేసులు నమోదు చేశామని డిప్యూటి కన్జర్వేషన్ అధికారి తెలిపారు. ఇంకా ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో పరిశీలిస్తున్నామని, అందుకు సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీభూమి అక్రమణలో పాల్గొన్నది 27923మంది అని అటవీశాఖ అధికారులే చెపుతున్నప్పటికి, 10306 మందిపై మాత్రం కేసులు నమోదు చేశారు. అందులో సగం మందిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదో మాత్రం అర్థం కావడం లేదని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నేతలు ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

జనవరి 12 న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశానుసారం పేట లో ఈ నెల 11.12 తేదీలలో 2కే రన్ నిర్వహించడం జరుగుతోందని పేట ఎస్సె బాలరాజు తెలిపారు. 2కే రన్ లో పాల్గొనే అభ్యర్థులు తమ పేర్లను శంకరంపేట పోలీస్ స్టేషన్లో ముందుగా నమోదు చేసుకొని 2కే రన్ లో పాల్గొనాలని ఎస్సె బాలరాజు తెలిపారు. పెద్దే శంకరంపేట జనవరి 8

(యదార్థవాది)

తెలంగాణ సంస్కృతికి జాతరలు నిలువెత్తు నిదర్శనం

మల్లికార్జున స్వామి జాతరలో బీఆర్ఎస్ నాయకులు నీలం మధు

రామచంద్రాపురం జనవరి 8 (యదార్థవాది) జాతరలు తెలంగాణ సంస్కృతి నిదర్శనమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,చిట్కుల్ సర్పంచ్ నీలం మధు తెలిపారు.తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామల్లో ఇలాంటి ఉత్సవాలు, జాతర్లు నిర్వహించడంతో అందరూసుభిక్షంగా ఉంటారని అందరూ నమ్ముతారని తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా మల్లికార్జునస్వామి చూడాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని మీలో మనిషిగా మీవెంటే ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టుపల్లి నాగయ్య, బొల్లారం శ్రీశైలం, గట్టుపల్లి పొండు,కుమ్మరి రమేష్ బాబు, కషం గారి పొండు,శ్రీశైలం, రాజేష్,జగన్,గోపాల్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్.ఎమ్.ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దుష్ట చతుష్టయం విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

వై.వి సుబ్బారెడ్డి

పాయకరావుపేట జనవరి 8 (యదార్థవాది) ప్రభుత్వంపై దుష్ట చతుష్టయం చేస్తున్న విష ప్రచారాన్ని రాబోయే ఎన్నికల్లో తిప్పికొట్టి ఇంటికి సాగనం పాలని టీటీడీ చైర్మన్ వైయస్సార్సీపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి సుబ్బారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు పవన్ కల్యాణ్ ఎల్లో మీడియా మాయ మాటలతో దుష్ప్రచారం చేస్తూ తప్పుడోవ పట్టిస్తున్నారని వారి మాటలను నమ్మితే ప్రజలు మోసపోయి పద కాలకు దూర మైపోతారన్నారు. పాయకరావుపేటలో జరిగిన ఆ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష కుట్రలు తెలియజేసేందుకు వాలంటీర్ వ్యవస్థకు సమాంతరంగా పార్టీ వ్యవస్థపనకు రూపకల్పన చేశామని తెలియజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తో ప్రతి ఇంటికి ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించాలన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను రాబోయే ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.రోడ్లు భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజా,ఎంపీ బి.సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు,మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, వెంకట్రావు,మాజీ ఎమ్మెల్సీ డివి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

కలెక్టరేట్‌ను ప్రారంభిస్తారు.అదే రోజు మధ్యాహ్నం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించి, సమీకృత కలెక్టరేట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

సీఎం కేసీఆర్ ఈనెల 12న

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా పాల్వంచలో ఉన్న కలెక్టర్ ఆఫీసును జిల్లా కలెక్టర్ అనుదీప్, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు పరిశీలించారు.దీనికి సంబంధించి తగు సూచనలు జిల్లా అధికారులకు చేశారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు సీఎం పర్యటనని విజయవంతం చేయాలని చెప్పారు.కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,పార్లమెంట్ సభ్యులు, విప్, జిల్లా శాసనసభ్యులు,ఎమ్మెల్సీలు, జిల్లా ప్రజా ప్రతినిధులు అందరూ హాజరవుతారని, దానికి తగ్గ ఏర్పాట్లు మనంగా ఉండాలని ఎమ్మెల్యే వనమా సూచించారు.

18 తర్వాత ఖమ్మం కలెక్టరేట్

ప్రారంభం

ఇక సంక్రాంతి పండుగ అనంతరం అంటే ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సకల సదుపాయాలతో జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్లను నిర్మిస్తోంది. ఇప్పటికే పలు జిల్లాల్లో కలెక్టరేట్ల నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి వచ్చాయి. మరికొన్ని నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి రెడీగా ఉన్నాయి. మరికొన్ని తుదిదశలో నిర్మాణ పనులు సాగుతున్నాయి.

వార్తల మీద విశ్వాసం పోతుంది

పటాన్ చెరు జనవరి 8 (యదార్థవాది) తెలంగాణ ఉద్యమ సాధనలో ప్రతి అడుగులో కలం వీరులు సీఎం కేసీఆర్‌తో కలిసి నడిచారని, జర్నలిస్టుల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేశారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభలు, ఇండియ న్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) 10వ ప్లీనరీలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా సంస్థల విశ్వసనీయతతో పాటు, ప్రసారం చేస్తున్న వ్యక్తులకు సైతం నిబద్ధత ఉన్నప్పుడే, ప్రసారం చేసే వార్తలపై విశ్వాసం కలుగుతుందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. సమాజంలో వార్తల మీద విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చిందని చెప్పుకోవడం బాధాకరమన్నారు. కొన్ని సంస్థలు కావాలనే తెలంగాణకు వ్యతిరేకంగా వార్తలు రాస్తూ, ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి కుట్రలపై జర్నలిస్టులు సైతం ఆలోచించాలని సూచించారు. గత తొమ్మిదేండ్లలో ప్రధాని మోదీ ఒక్కసారి కూడా మీడియా సమావేశం నిర్వహించలేదన్న ఎమ్మెల్సీ, దీనిపై ఒక్క జర్నలిస్టు యూనియన్ కూడా ప్రశ్నించలేదన్నారు. సీఎం కేసీఆర్ వందలాది మంది జర్నలిస్టులతో మీడియా సమావేశం నిర్వహించి, విలేఖరులు అడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానం చెబుతూ సమస్యలకు పరిష్కారం చూపిస్తారని పేర్కొన్నారు. రాజకీయ నేతలకు పారదర్శకత, నిబద్ధత ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రం జర్నలిస్టులకు రూ.100 కోట్ల నిధులు కేటాయించినట్లుగానే, కేంద్ర ప్రభుత్వం సైతం జర్నలిస్టులకు నిధులు కేటాయించేలా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) డిమాండ్ చేయాలని, బీఆర్ఎస్ పార్టీ సైతం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఫైస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

వివేకానంద ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

విఆర్ పురం జనవరి 8 (యదార్థవాది) తూర్పుగోదావరి జిల్లా విఆర్ పురంమండలంలో వివేకానంద ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు రేఖపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కమిటీ నూతన అధ్యక్షులుగా మనక పల్లి సత్తిబాబు, కార్యదర్శిగా బండి వెంకట రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గోలి వికాస్, సహాయ కార్యదర్శిగా ధన్నాన రాము, సహాయ కార్యదర్శి గా వెంకటేష్, కోశాధికారిగా కె. కృపారావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బి. రామారావు, బొర్రా అరుణ్ గణేష్, బి. శ్రీనివాస్, యడ్ల రాజు, బి. మహేష్, పేరం శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక అయ్యారు.నూతన కమిటీ సభ్యులకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మండల అధికారులు అభినందనలు తెలిపారు."

విషం కలిపారేమో?

మొదటిపేజీ తరువాయి..

అందించారు. అయితే, ఆ టీని తాగేందుకు ఆయన నిరాకరించారు. ఆ టీలో విషం కలిపివుంటారేమోనని అఖిలేష్ యాదవ్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో అక్కడి వారంతా కొంత షాక్ కి గురయ్యారు. ఈ వ్యవహారం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది. కాగా, స్వామి ప్రసాద్ మౌర్య నేతృత్వంలో సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు మనీష్ జగన్ అగర్వాల్‌ను విడుదల చేయాలని కోరుతూ డీజీపీ ప్రధాన కార్యాలయం గేట్ నంబర్ టూ వెలుపల నిరసన చేపట్టారు.లక్నోలోని పోలీసు ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన తర్వాత, మనీష్ అగర్వాల్‌ను కలిసేందుకు అఖిలేష్ యాదవ్ గోసాయిగంజ్ జిల్లా జైలుకు చేరుకున్నారు. పార్టీ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ట్విట్టర్‌లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు మనీష్ జగన్ అగర్వాల్‌పై హజ్రత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదైన తర్వాత లక్నో పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. మనీష్ జగన్ అగర్వాల్ అరెస్టును పార్టీ ట్విట్టర్‌లో ఖండించింది. మనీష్ జగన్ అగర్వాల్ ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందినవారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన జగన్నాథ్ ప్రసాద్ అగర్వాల్ కుటుంబ సభ్యుడినని ఆయన పేర్కొన్నారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో జగన్నాథ్ ప్రసాద్ కూడా రాజ్యసభ సభ్యుడు.

టీఎస్ఆర్టీసీ కొత్త బిజినెస్ నేడే ప్రారంభం

టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్.. ఈ వాటర్ బాటిల్ విక్రయాలను ప్రారంభించనున్నారు. ఈ వాటర్ బాటిల్.. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లల్లో అందుబాటులోకి తీసుకుని రానుంది. బహిరంగ మార్కెట్ లోనూ ఈ మంచినీళ్ల బాటిళ్లను విక్రయానికి ఉంచనుంది ఆర్టీసీ. మహాత్మాగాంధీ సెంట్రల్ బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, రవాణా, రోడ్డు-భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్.. ఈ వాటర్ బాటిల్ విక్రయాలను ప్రారంభించనున్నారు. ఈ వాటర్ బాటిల్ ను సొంత బ్రాండ్ తో ఉత్పత్తి చేయనుంది టీఎస్ఆర్టీసీ. ప్రయాణికుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ వాటర్ బాటిల్స్ విక్రయాలను చేపట్టినట్లు వీసీ సజ్జనార్ తెలిపారు. మంచినీరు పేరుతో కల్తీ బ్రాండ్లు అనేకం బహిరంగ మార్కెట్‌లోకి పంపిణీ అవుతున్నాయని, వాటికి స్వస్తి చెప్పబోతోన్నామని అన్నారు. జివా పేరుతో స్వచ్ఛమైన మంచినీటిని ప్రయాణికులకు అందించనున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో జివా వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. జివా అంటే తేజస్సు, కాంతి-దీనికి తగ్గట్టుగానే మంచినీటిని సరఫరా చేస్తామని సజ్జనార్ హామీ ఇచ్చారు. ఆకర్షణీయంగా వాటర్ బాటిల్ ను డిజైన్ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

కొటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయము నుండి పాత కోటేశ్వర స్వామి ఆలయం వరకు నడక దారి ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎంపీ లావు కృష్ణదేవరాయలు ,జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అదవిశాఖ అధికారులు. పాత కోటేశ్వర స్వామి నడకదారిని మెట్ల మార్గం చేయాలని నిర్ణయించిన అధికారులు. మెట్ల మార్గం ఏర్పాట్లకు అయ్యే ఖర్చు త్రికోటేశ్వర స్వామి దేవస్థానం నుండి భక్తుల నుండి భక్తుల నుండి విరాళాల రూపంలో సేకరించాలని నిర్ణయించారు.

-నరసరావుపేట, జనవరి 8 (యదార్థవాది)

విజేతలకు నగదు బహుమతులు

దేవరుప్పుల, జనవరి 7 (యదార్థవాది) : దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామంలో జనవరి 12,13 వ తేదీలలో ఎర్రబెల్లి దయన్న సైన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించబడుతున్నాయి.ఇందుకు గాను భీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి వాలీబాల్ క్రీడోత్సవాలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 20 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 12 వేల రూపాయలు, బెస్ట్ ఆఫ్ ది టీం కు ఆరు వేల రూపాయల నగదుతో పాటుగా ట్రోఫీలు, షీల్డ్ లు బహుమతులుగా అందజేయనున్నారని తెలిపారు. కావున పోటీలలో పాల్గొనదానికి ఇచ్చిన టీమ్స్ పేర్లను జనవరి 10 తేదీ రోజున టీమ్స్ డ్రా తీయడం జరుగుతుందని,ఇంకా ఎవరైనా ఆసక్తి కలిగిన వాలీబాల్ క్రీడాకారులు తమ తమ టీం పేర్లను ఆర్గనైజింగ్ గ్రూప్‌కి తెలియజేసి నమోదు చేసుకుని పోటీలో పాల్గొని సంక్రాంతిపండుగ సందర్భంగా నిర్వహించే వాలీబాల్ క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎర్రబెల్లి దయన్న సైన్యం ఆర్గనైజింగ్ గ్రూప్ వారు కోరారు.

శ్రీ సాయి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

మణుగూరు, జనవరి 8 (యదార్థవాది) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అశోక్ నగర్ అంబేద్కర్ సెంటర్ నందు పినపాక మండలం ఈ. బయ్యారం గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కోడం నరసింహారావు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ సాయి అన్నపూర్ణ హాస్పిటల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది, హాస్పటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నది కాబట్టి మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు, ప్రజాసేవలో ఉంటూ ఎల్లవేళలా ప్రజలకు మంచి ట్రీట్మెంట్ అందించాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

షాద్ నగర్, జనవరి 8 (యదార్థవాది) : షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2009-12 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 12ఏళ్ల తరువాత 40 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ సంతోషించారు.పాత స్నేహితులు ఎక్కడో ఒకచోట కలిస్తే ఆ సంతోషం వేరే.. అలాంటిది ఎప్పుడో చదువుకుని చాలా ఏళ్ల తర్వాత కలిస్తే ఆ సంతోషానికి అవధులు ఉండవు. విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలుకరించుకావడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరు కనుకనే పూర్వ విద్యార్థులందరూ ఉన్నత పదవుల్లో ఉన్నారని కొనియాడారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. తమ ఆశీస్సులతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని అధ్యాపకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రత్నం,వెంకటేష్, బాలరాజ్, కవిత సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి రాజుపేటలను మండలాలు చేయాలి

ములుగు, జనవరి 8 (యదార్థవాది) మల్లంపల్లి లక్ష్మీదేవి రాజుపేట గ్రామాలను మండలాలు చేయాల్సిం దేనని వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న కూడా మండలాలు చేయకపోవడం అధికార పార్టీ వైపల్యం కాదా అని ప్రశ్నించారు. పక్క జిల్లాలలో గోరి కొత్తపల్లి గ్రామాన్ని మండలం చేస్తే మన నాయకులు ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జెడ్పిటిసిలు రాజనామాలు చేసి మండలాల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. లేనియెడల త్వరలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నారాస్తారోకో నిర్వహించిప్రభుత్వం పైఒత్తిడి తెస్తామన్నారు. గ్రామాలు చేశానికి వెన్నుముక లాంటిది అలాంటి గ్రామాలను మండలాలుచేస్తే అభివృద్ధిపతంలో దూసుకపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్,ములుగు మండల అధ్యక్షుడు కొండ బోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్, నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మెన్ శ్రీనివాస్ రావుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన పదవి నుండి తొలగించి, బోర్డును ప్రక్షాళన చేయాలి. ఆదివారం ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి పుట్ల లక్ష్మణ్, హాజరయినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురౌతున్నారు.ప్రశ్న పత్రంలో తప్పిదాలు వచ్చాయని తద్వారా లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈవెంట్స్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పెంచడం జరిగింది. పాత పద్ధతిలోనే కొనసాగించి, రన్నింగ్ లో అర్హత పొందిన అభ్యర్థులందరికీ మెయిన్స్ ఎక్సామ్ కి అవకాశం కల్పించాలని ప్రగతిభవన్ ముట్టడికి అన్ని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ ముట్టడిలో అన్ని జిల్లాల నుండి విద్యార్థి, యువజన నాయకులతో పాటు పెద్ద ఎత్తున అభ్యర్థులు ప్రగతిభవన్ ని చుట్టుముట్టబోతున్నారు. 600/800 పరుగు పందెంలో ఉతీర్ణత సాధించిన ఎస్.ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులందరికి మెయిన్స్ పరీక్ష అవకాశం కల్పించాలి. ప్రిలిమ్స్ ప్రాథమిక మల్టీపుల్ పరీక్షలో తప్పుగా వచ్చిన ,ఎడు ప్రశ్నలకు మార్కులు కలపాలని హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఛైర్మెన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి.ప్రిలిమ్స్ పరీక్షలలో తప్పుగా వచ్చిన ప్రశ్నలన్నింటికీ మార్కులను కలపాలి.ఈ కార్యక్రమంలో ఏ. ఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నబాబు, ఉపాధ్యక్షులు శివ, కార్యదర్శి రాష్ట్ర సమితి నాయకులు హరీష్ జిల్లా నాయకులు శ్రీహరి, దుర్గాప్రసాద్, జెక్క సాయి, నవీన్, అభిరెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ మృతులకు..

మాలోతు నెహ్రూ నాయక్ సాయం

మహబూబాబాద్, జనవరి 8 (యదార్థవాది) : మహబూబాద్ జిల్లా లోని చిన్నగూడూరు మండలం మంగోలిగూడెం తండాకు చెందిన 8 మందికి ఇటీవల కురవి మండలం సోమ్లా తండా వద్ద గ్రానైట్ లారీ లోని రాళ్లు ఆటో మీద పడడం తో ముగ్గురు చనిపోయారు, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి వారి కుటుంబాలను పరామసించి, నివాళులు అర్పించిన దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భాద్యులు మాలోతు నెహ్రూ నాయక్ ,చనిపోయిన సుమన్, శ్రీకాంత్,నవీన్ కుటుంబాలకు 15 వేలు, గాయపడిన లునవత్ వీరన్న,లింగంపల్లి రాంబాబు,శేఖర్ మరియు మిగతా ముగ్గురి కుటుంబాలకు ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రమాదం చాలా దూరదుష్టకరమని,చనిపోయిన వారు చిన్న వయసు వారుకావడం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు,బాధితులకు న్యాయం జరిగే వరుకు పోరాడుతమని, జిల్లా లో ఉన్న గ్రానైట్ ఇంద్రస్ట్రీ యాజమాన్యం నియమ నిబంధనలు పాటించకుండా అధిక ఓవర్ లోడ్ వాహనాలు రోడ్డు మీద రావడం వలన ఈ లాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు, పోలీస్ వారు వాహనాలకు అనుమతి ఎలా ఇస్తున్నారని,ప్రమాదానికి కారణమైన గ్రానైట్ లారీ డ్రైవర్, ఓనర్, రాళ్లు కొనుగోలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, వారి నుండి ఎక్కువ నష్టపరిహాన్ని బాధిత కుటుంబాలకు అందజేయాలని, ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబాలను 10లక్షలు ప్రకటించాలని ఆయనడిమాండ్ చేశారు. అదేవిధంగా చిన్న గూడూరు గ్రామమంలో ఇడ్ క్యాన్సర్‌తో మొగిలిగాని రామ తార ఇటీవలే చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి పరామసించి,నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీఛైర్మన్ మెరుగు సత్య నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ భాద్యులు మాచర్ల వెంకన్న,మండల నాయకులుకోటి,ఎల్.కృష్ణ,కురవి మండల భాద్యులు మహేందర్ రెడ్డి,మండల నాయకులుమాలోతు రాజపుత్, శ్యామల శ్రీనివాస్, దోర్నకల్ మండల అధ్యక్షులు దీస్ జగదీశ్, ఆనంతుల ఉపేందర్ గౌడ్,బానోతు రాందాస్,నుధర్ సింగ్, బానోతు కళ్యాణ్, గుగులోతు నరేష్ తదిదరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ లో అంబేద్కర్ కు నివాళులు

బోడుప్పల్, జనవరి 8(యదార్థవాది) : పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నిరంతరం పనిచేస్తుందని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నేత నత్తి మైసయ్య పేర్కొన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ ఆదివారం తో 203 వారాలుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఆశయ సాధన సంఘంరాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య పాల్గొని జై భీమ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనేక అధికరణలు పొందుపరిచారని వాటిని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నిరంతరం పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని తెలిపారు. కులాలను, మతాలను, ప్రాంతాలను పక్కనపెట్టి బహుజన రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చాడు. రాజ్యాధికారం మన చేతిలో ఉన్నప్పుడు మాత్రమే అంబేద్కర్ ,ఆశించిన సమ సమాజ నిర్మాణం సాధ్యమైతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికాల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఈ జ్ఞానమాల కార్యక్రమంలో పాలుపంచుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని బాబాసాహెబ్ అంబేద్కర్ బహుజన సమాజ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన త్యాగశీలి అని, ఆయన త్యాగాన్ని వృధాకానియొద్దని పిలుపునిచ్చాడు. బోడుప్పల్ మాజీ ఉప్ప సర్పంచ్ ఎల్ల గొని బాల్ రాజ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం చాలా గొప్పదని కొనియాడారు. అంబేద్కర్ ను ఒక కులానికి పరిమితం చేయొద్దని అంబేద్కర్, అందరు వాడని ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి మన భారతదేశంలో జన్మించడం మన అందరి అదృష్టమని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చాడు. నత్తి మైసయ్య బృందం చేపట్టిన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మునిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేష్ మునిరాజ్ బాబు యాదవ్, జ్ఞానేశ్వర్ గిరి, నత్తి విజయ్ ప్రధాన కార్యదర్శి మండుల సూర్య కిరణ్ ఈతకోట గోపాలకృష్ణ, డ్రైవర్ సంఘం అధ్యక్షులు ఏసు రాజు నాగరాజు బెక్కం శివ బందారి సాయి, కంచి సతీష్ ప్రభాకర్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

టియూడబ్ల్యూజే రాష్ట్ర మహ సభలు

ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కవిత తదితర ఎమ్మెల్యేలు, హాజరైన షాద్ నగర్ జర్నలిస్టులు

షాద్ నగర్, జనవరి 08 (యదార్థవాది): టియూడబ్ల్యూజే రాష్ట్ర మహ సభలు పటాన్ చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు ఈ సభలు ఐజేయు సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ మహ సభలకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నుండీ పెద్దఎత్తున జర్నలిస్టులు హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్టులు ఎం.డి.ఖజాపాష కేపీ, కే.కృష్ణ, శివకుమార్, రాజేశ్ తదితరులు హాజరయ్యారు. 15రాష్ట్రాల ఐజేయూ ప్రతినిదులు, 33జిల్లాల నుండీజర్నలిస్టులు పెద్దఎత్తున హాజరయ్యారు.

ఆర్.ఎం.పి,పిఎం.పి... అసోసియేషన్ అధ్యక్షులుగా మంగళంపల్లి

బోయినిపల్లి, జనవరి 8 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఆర్ఎంపి,పిఎంపి నూతన కార్యవర్గాన్ని ఆయా గ్రామాల ఆర్ఎంపి,పిఎంపీ సభ్యుల సమక్షంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కని లక్ష్మీనారాయణ డివిజన్ ఉపాధ్యక్షులు పులి హనుమాండ్లు అధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మంగళంపల్లి రాజేశం,ప్రధాన కార్యదర్శిగా బిల్ల గణేష్,ఉపాధ్యక్షులుగా పచ్చునూరి సుధాకర్,కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులుగా వేములఆశోక్‌లను ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మంగళంపల్లిరాజేశం ముందుగానూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి,మాట్లాడుతూ తనపైనమ్మకంతో ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకుకృతజ్ఞతలు తెలిపి,ఆర్ఎంపి, పీఎంపి యూనియన్ సంక్షేమానికి కృషి చేస్తానని,సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తాననినూతనఅధ్యక్షులు మంగళంపల్లిరాజేశం తెలిపారు.

ఐక్యమత్యంతో కాంగ్రెస్ ను గెలిపించాలి

పినపాక నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

మణుగూరు, జనవరి 8 (యదార్థవాది) : పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలఅధ్యక్షులు పీరినాకినవీన్ ఆధ్వర్యంలోపినపాక నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంఆదివారం నిర్వహించిన నియోజక వర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పినపాక నియోజకవర్గంలో ఉన్ననాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా ఉండి,ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోట లాంటి పినపాక నియోజకవర్గ గడ్డ మీద అందరూ కష్టపడి గతంలో లాగానే మళ్ళీకాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచక పాలన,నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని,అటు దేశంలో ఇక్కడ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీఅధికారంలోకివస్తుందని ధీమా వ్యక్తంచేశారు.అలాగే కాంగ్రెస్‌పార్టీ తోనే పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు, రైతులకు, నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉన్నదని ఈ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడు మండలాల అధ్యక్షులు,పినపాక నియోజకవర్గ స్థాయినాయకులు, సీనియర్ నాయకులు నియోజకవర్గ యువజన నాయకులు మహిళలు కార్యకర్తలు అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుబందు పడినా.. ఇవ్వని బ్యాంకు అధికారులు

విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకుంటాం: మంత్రి హరీష్‌రావు

మహబూబాద్, జనవరి 8 (యదార్థవాది) తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రైతుబంధు సాయాన్ని గత నెల 28వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించింది ప్రభుత్వం. ప్రస్తుతం యాసంగిలో పంటల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకంలో జమచేస్తున్న డబ్బును బ్యాంకులు నిలిపివేస్తున్నాయి. ఎందుకంటే సదరు రైతు బ్యాంకుకు బాకీ ఉండటంతో ఆ మొత్తాన్ని బ్యాంకు బాకీ కింద పట్టేసుకుంటున్నాయి. అయితే గత పది రోజుల్లో 54.70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.4,327.93 కోట్లను వ్యవసాయశాఖ జమచేసింది. కానీ రైతు పంట రుణం పాత బాకీ ఉన్నందున ఖాతాలో పడిన రైతుబంధు నగదును బ్యాంకులోంచి తీయకుండా నిలిపివేస్తున్నామని, బాకీ ఉన్న డబ్బులు వెల్లిస్తేనే విడుదల చేస్తామని కొన్ని బ్యాంకులు తేల్చి చెబుతున్నాయి. ఇవే కాకుండా గత వానాకాలంలో పండించిన వరిధాన్యాన్ని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ఆ డబ్బులు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారి బ్యాంకు అకౌంట్లో జమచేస్తోంది. ఆ డబ్బు పాత బాకీ ఖాతాలకే బ్యాంకులు మళ్లిస్తున్నాయట. ఇలా పాత బాకీ ఉన్నందున ఖాతాలో పడిన రైతుబంధు పథకం డబ్బులను నిలిపివేస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే బ్యాంకులకు పాత బకాయిలు ఉన్నా, రైతుబంధు పథకం డబ్బులు నిలిపివేయవద్దని, రైతులకు ఇచ్చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ బ్యాంకులను ఆదేశించినా బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెబుతున్నారు. రాష్ట్రంలో చాలా మంది రైతుబంధు బ్యాంకులోనే నిలిపివేత ఇలా రాష్ట్రంలో చాలా మంది రైతుల రైతుబంధు సాయాన్ని బ్యాంకులోనే ఉండిపోయాయని, బ్యాంకుకు ఉన్న పాత బాకీ ఉన్నందున ఆ డబ్బులు విత్‌డ్రా చేయకుండా బ్యాంకులు నిలిపివేస్తున్నాయని చాలా మంది రైతులు వాపోతున్నారు. పాత బాకీతో ముడిపెట్టకుండా రైతులు రైతుబంధు నగదును విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని వ్యవసాయ శాఖ ఆదేశించినా బ్యాంకులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇలా పాతబాకీ ఉన్నందున డబ్బులు నిలిపివేస్తే పంట సాగుకు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. తాము రిజర్వుబ్యాంకు నిబంధనలనే పాటిస్తామని, పాతబాకీలు కట్టనివారి పొదుపు ఖాతాల్లో ఉన్న సొమ్మును విడుదల చేయకుండా నిలిపివేసే అధికారం తమకు ఉందని బ్యాంకు అధికారులు చెబుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. విచారణ చేపట్టి అధికారులపై చర్యలు తీసుకుంటాం: మంత్రి హరీష్‌రావు ఇలాంటి అంశాలపై రైతులకు ఇబ్బందులు కలుగకుండా మంత్రి హరీష్‌రావు స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వము పంట పెట్టుబడి సహాయం కింద రైతులకు జమ చేసిన డబ్బును బ్యాంకులో పాత బకాయిలు కింద జమ చేసుకోవడానికి సంబంధించి విచారణ చేపట్టి వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎల్బీసీ (స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ) సెక్రెటరీని రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. భవిష్యత్తులో ఇట్లాంటి సంఘటన చోటు చేసుకోకుండా అన్ని బ్యాంకులకు ఎస్ఎల్బీసీ మార్గదర్శకాల ప్రకారం రైతుబంధు పంట పెట్టుబడి సహాయాన్ని పాత బకాయిల కింద జమచేయకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించవలసిందిగా మంత్రి ఆదేశించారు. బ్యాంకులో రైతుల నగదు నిలిచిపోకుండా చూస్తాం: నిరంజన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో ఇప్పటికే 54 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పథకం నగదు జమ చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఏ బ్యాంకులోనైనా ఖాతాలను నిలిపివేస్తే రైతులు వెంటనే సమీపంలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకుకు వెళ్లి అక్కడి సిబ్బందితో మాట్లాడి రైతుల ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా చేసే ఏర్పాట్లు చేసేలా ఆదేశాలు ఇస్తామన్నారు. అయితే యాసంగి వేళ రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యయ ప్రయాసల కోర్చి రైతుబంధు కింద ఏడు వేల కోట్లను దశలవారీగా రైతుల ఖాతాల్లో జమచేస్తోందని ఆయన అన్నారు.

శ్రీకాళహస్తి, జనవరి 8 (యుదార్థవాది): శ్రీకాళహస్తి నియోజకవర్గం శివనాథపురం గ్రామంలో అమ్మఆశ్రమం వ్యవస్థాపకులైన నరోజనమ్మ 85 జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు పాల్గొన్నారు.నరోజనమ్మ జన్మదిన కేకును కట్ చేశారు.చైర్మన్ మాట్లాడుతూ నరోజనమ్మకి జన్మదినశుభాకాంక్షలు తెలియజేసారు అమ్మ ఆశ్రమంలో సుమారు 22 సంవత్సరాలుగా 30 మంది వృద్ధులను సొంతఅమ్మలాగా చూసుకుంటున్నారని తెలియజే శారు. నరోజనమ్మకి తల్లి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయుశీశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. అనంతరం శేషవస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకు భూలక్ష్మి, జయంతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత పోలీసుల ఆత్మీయ సమ్మేళనం

బోడుప్పల్, జనవరి 8 (యుదార్థవాది) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ఎస్ఎస్ గార్డెన్ లో మాల్లారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవివిరమణ పొందిన పోలీసుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ ఆత్మీయ సమ్మేళనకుబోడుప్పల్ మున్సిపల్ కాలనీల సంక్షేమ సమాఖ్య ఛైర్మన్ రాపోలు రాములు హాజరై వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నపని ఒత్తిడి, సంఘటనలు జరిగిన సమయంలో కొన్ని రోజుల వరకు కుటుంబ సభ్యుల ముఖం చూడని పరిస్థితి ఉంటుందని అన్నారు. వారు ఆరోజులలో జరిగిన వాటిని గుర్తు చేసుకుని తీపి కుుుదున నెమరు వేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చెంచల నర్సింగ్ రావు, రామకృష్ణ రెడ్డి, గద్దం యాదగిరి,మహేష్, మాజీపు పోసులు ఎస్. నళ్ళనారాయణ,రమేష్ చౌదరి,ఎం ఎం నయీమ్, నర్సింహులు,ఎస్ కుమారస్వామి, తిరుపతి రెడ్డి,చల్లూర్ి,అబుదుద్దీన్, మహేష్, కిషన్ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

టేప్ ఎక్స్ పో-2023.. గృహ నిర్మాణ రంగ సమాహారం

ప్రజలకు ఎంతో ఉపయుక్తం: ఎంపీపీ మోహిత్ రెడ్డి

లక్కీ డిప్ విజేతలకు బహుమతులు ప్రదానం

తిమ్మసని, జనవరి 8 (యుదార్థవాది) స్టైనర్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టేప్) ఆధ్వర్యంలో తిరుపతి వేదికగా నిర్వహించిన టేప్ ఎక్స్ పో-2023 గృహ నిర్మాణ రంగ సమాహారంగా నిలిచిందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఎక్స్ పో-2023 ఆదివారం ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటువంటి ప్రదర్శనలు మరిన్ని నిర్వహించాలని, ఇంటి నిర్మాణాలకు అవసరమైన సమాచారం ప్రజలకు తోడ్పడుతుందని మోహిత్ రెడ్డి వెల్లడించారు. అనంతరం లక్కీ డిప్ లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రిఫ్రిజిరేటర్ ను, రెండవ బహుమతిగా మైక్రో ఓవెన్, మూడవ బహుమతిగా మిక్సర్ గ్రైండర్ ను అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టేప్ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలు

పాటీలో నాలుగవ స్థానంలో నిలిచిన జగగాము జిల్లా జట్టు



పాలకుర్తి, జనవరి 8 (యుదార్థవాది) తెలంగాణ స్టిన్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి,హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో మన జనగామ జిల్లా తరుపున ఆడిన సుధా టెక్నో స్కూల్ క్రీడాకారుల బృందం నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ముఖ్య అతిథిగా బాలల రాష్ట్ర అధికార ప్రతినిధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శారీరక వ్యాయామం, క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరమని తెలిపారు, పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ గెలిచిన నాలుగు టీంల క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందచేశారు. పి ఈ టీ లను ఘనంగా సన్మానించారు. మొదటి స్థానం సూర్యాపేట, రెండవ స్థానం సంగారెడ్డి, మూడవ స్థానం వికారాబాద్ వరసగా నిలిచాయి. గత మూడు రోజులు గా నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఈ రోజుతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో పాల్గొన్న జట్లు అసోసియేషన్ కార్యదర్శి కోదు సంతోష్, పి ఈ టీ పెంతల శరత్ సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు సాయిరామ్, దినేష్, చరణ్, జగన్,క్రిశైలం, అభిరామ్,రామ్ చరణ్ ఇతర స్కూల్ విద్యార్థులు సాయి తేజ, రమేష్ చరణ్ లను స్కూల్ కరెస్పాండంట్ రాపాక విజయ్ ఉపాధ్యాయులు అభినందించారు.

ఇబ్రహీం, జనవరి 8 (యుదార్థవాది): ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో ఇతర పార్టీలలో జోష్ మొదలైంది.అందులో ముఖ్యంగా ఇబ్రహీం బిఆర్ఎస్ పార్టీలో రాజకీయం రోజుకు ఒక మలుపు తిరుగుతుంది. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొంత మంది ముఖ్య నేతలు బిజెపి లోకి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతుంది.ఇబ్రహీం నుండి పోటీ చేసేందుకు ఒక వైపు మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యమరో వైపు ప్రస్తుత ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు.ప్రస్తుతం ఇద్దరు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు.టికెట్ మాత్రం సిట్టింగ్ లకే కేటాయిస్తామని పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడంతో పార్టీలో గందరగోళం మొదలైంది. కెసిఆర్ ప్రకటన అనంతరం కూడా మాజీ ఎంపీ పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యల ఇద్దరు నియోజకవర్గంలో మిత్రతంగా పర్యటిస్తూ ప్రజలను ప్రసన్నం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.ఎలాగైన ఇబ్రహీం నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలవాలని ధృడ సంకల్పంతో కనకయ్య ఉన్నట్లు తెలుస్తుంది.టికెట్ రాని పక్షంలో బిజెపి లేదా కాంగ్రెస్ లేదా ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.అందుకు నిదర్శనమే ఖమ్మంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటన.ఖమ్మంకి ఇబ్రహీం నియోజకవర్గాల్లో తన అనుచరులు పోటీ చేస్తారని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో ఇబ్రహీం నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైంది.పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నటువంటి కోరం కనకయ్య పోటీ చేయడం ఖాయమని తేలిపోయింది.అది ఏ పార్టీ అనేది ఇంకా స్పష్టంత లేదు.కనకయ్య నిర్ణయం కోసం నియోజకవర్గ ప్రజలు ఉత్సుకంగా ఎదురు చూస్తున్నారు.మరోవైపు ఖమ్మం మాజీ ఎంపీ పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి,కోరం కనకయ్య బిజెపిలో చేరబోతున్నారని ఊహాగానాలతో బీజేపీ శ్రేణులు జోష్ గా ఉన్నట్లు తెలుస్తుంది.ఒకవేళ కనకయ్య ఇబ్రహీం నియోజకవర్గం నుండి బిజెపి తరపున పోటీ చేస్తే ఆయన గెలపదం ఖాయమని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయన ఇతర పార్టీలోకి వెళ్లినట్లయితే బిఆర్ఎస్ పార్టీలో చీలిక రావడం ఖాయమని తద్వారా బిఆర్ఎస్ ఓటమి చెందే అవకాశం ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఏది ఏమైనా రానున్న రోజుల్లో ఇబ్రహీంలో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

డబుల్ బెడ్ రూం పనులపై మంత్రికి శ్రద్ధ లేదు..

ఆరోజే ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్

చాంద్, జనవరి 8 (యుదార్థవాది) : మొండేరా మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లలో ఏమాత్రం పురోగతి లేదని నాణికరం పనులు చేస్తూ కాలాన్ని వెళ్లదీస్తున్నారని ఆరోజే ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ గారు తెలిపారు. ఈరోజు ఆయన మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. మంత్రి కమిషన్ల వల్లే పనులకోసం ఆస్తాన కాంట్రాక్టర్ ను పెట్టుకొని చిన్న చిన్న పనులకు కోట్ల రూపాయలు కేటాయించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వారి జేబులు నింపుకుంటున్నారని కానీ పేద ప్రజలకు ఇళ్ళు కట్టే విషయంలో తక్కువ కమిషన్లు వస్తాయి కాబట్టి ఆయనకు మనసు రావడం లేదని అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ తిరికి డబుల్ బెడ్ రూంలు అవసరం ఉంటే కేవలం మండల కేంద్రాలలో మాత్రమే నిర్మించి ప్రసాదం పెట్టి నైవేద్యం దొబ్బేసినట్లు చేస్తున్నారని ఆయన అన్నారు. తక్షణం డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలని అర్హులయిన పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల కోసం కాకుండా మంత్రి తనకోసం మాత్రమే పని చేసుకుంటున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.

విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి మురళీధరన్ కలిసిన కోటపాటి

నిజామాబాద్, జనవరి 8 (యుదార్థవాది) : ఇండోర్‌లో జరుగుతున్న ప్రవాసి భారతీయదివస్‌లో పాల్గొంటున్నా విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి V.మురళీధరన్‌ను కోటపాటి నరసింహం నాయుడు కలిసి వినతిపత్రం సమర్పించారు. మస్కట్‌లో చిక్కుకున్న తెలంగాణ వీధుల దీపర్ల శేఖర్ కొత్తపల్లి, మక్కరు మండలం, ఐట్ల భోజిరెడ్డి ఉమ్మడి, నందిపేట్,మాచర్ల రావిందర్ గ్రామాల యువకులను విజ్ఞప్తి స్వామి అని ఏజెంట్ మోసగించి మస్కట్‌లో ఉద్యోగం లేక నాలుగు నెలలుగా ఉండటం వలన ఇండియాకు రావాలంటే 1,20,000/- వేలు జరిమానా కట్టాల్సివస్తుంది. వారిని జరిమానా లేకుండా ఇండియాకు రప్పించాల్సిందిగా కోరడం జరిగింది. ఒమాన్ దేశంలో పాలకులతో మాట్లాడి త్వరలో రప్పిస్తానని హామి ఇచ్చారు. అదేవిదంగా మలేషియాలో అనేక మంది జైళ్ళలో ఉన్నా వారిని రప్పించాల్సిందిగా కోరడం జరిగింది. ఇండియకు తిరిగి వచ్చేందుకు సంతోష్ మనాల, తోటకోల ప్రవీణ్ కుమార్, మాలవత్ దేవేందర్ ను మలేషియలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారిని రక్షించి ఇండీకి చేర్చాల్సిందిగా కోరడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించారు.మరియు తెలంగాణకు సంబందించి గల్ఫ్ కార్మికులు ప్రత్యేకంగా వివిధ దేశాలలో అనేక రకాలుగా ఏజెట్ల చేతులో మోసపోతున్నా వాళ్ళ అందరి గురించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ద్వారా ప్రవాసి భీమాయోజన ఏదైతే ఉందొ టిపితాభీమాగా కూడ మర్చలని చెప్పి కోరడం జరిగింది. అదేవిదంగా ఆంధ్రాయిదా సంస్థ ద్వారా వెలఫర్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది. వీటి అన్నింటికి కూడ సానుకూలంగా స్పందించారు.

డిసిసి డెలిగేట్లతో హాత్ సే హాత్ జోడో అభియాన్ సమావేశం

నిజామాబాద్, జనవరి 8 (యుదార్థవాది) కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్వర్యంలో భాక్ కాంగ్రెస్ అధ్వర్యంలో మరియు డిసిసి డెలిగేట్లతో హాత్ సే హాత్ జోడో అభియాన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి గ్రామస్థాయిలో ప్రజలందరూ ఒకటి కావడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిర్యంలోనని కానీ అది క్రమక్రమన నాయకుల దగ్గర ఆగిపోయిందని తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు వెళ్లి ప్రజలలో కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్లడానికి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం జనవరి 26 నుండి నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని చాలా ప్రాముఖ్యంగా తీసుకుందని, హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా జనవరి 26 నుండి రెండు నెలల పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తూ, జెండా ఎగరవేస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే పనులను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భాక్ కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రతి బూత్ నందు వాల్పాస్ గ్రూపులు తయారు చేయాలని, జనవరి 10వ తేదీన భాక్ స్థాయిలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం యొక్క సమావేశాలు నిర్వహించి, జనవరి 26వ తేదీన జెండా ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మానాల మోహన్ రెడ్డి సూచించారు. రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడోయాత్ర విజయం సాధించిన విధంగా ప్రజలందరూ సహకరించి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలని మానాల మోహన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్వక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఓబీసీ అధ్వక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా ఎస్ఎస్యుఐ అధ్వక్షులు వేణు రాజ్, జిల్లా మైనారిటీ అధ్వక్షులు ఇర్ఫాన్ అలీ, జిల్లా ప్రధ గండ కమిటీ చైర్మన్ జావిద్ అక్రమ్, మాజీ పిసిసి కార్యదర్శులు రాంధూపాల్, రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలిగేట్ ఈసా, నిజామాబాద్ అర్బన్ భాక్ కాంగ్రెస్ అధ్వక్షులు భాక్ ఏ శేశ మహేష్, భాక్ బి అబుద్ బిన్ హందన్, బాల్కొండ నియోజకవర్గ భాక్ బి కాంగ్రెస్ అధ్వక్షులు గంగ ప్రసాద్, నిజామాబాద్ రూరల్ భాక్ ఏ కాంగ్రెస్ అధ్వక్షులు శ్రీనివాస్,భాక్ బి సంతోష్ రెడ్డి, బాన్సువాడ భాక్ బి కాంగ్రెస్ అధ్వక్షులు ఇందూర్ శేఖర్, ఆర్మూర్ భాక్ బి కాంగ్రెస్ అధ్వక్షులు వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ గడుగు రోహిత్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోల ఉష, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి సుజాత, నగర మహిళా అధ్వక్షురాలు రేవతి, డిసిసి డెలిగేట్ మల్లెకి జీగం, వడ్ల మరియు వివిధ మండలాల అధ్వక్షులు, సూతనంగా నియమింపబడిన డిసిసి డెలిగేట్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల చెక్కు

బోయినపల్లి, జనవరి 8 (యుదార్థవాది) చొప్పదండి నియోజకవర్గంలోని కొదుమ్మల మండలం,అల్గునూర్‌పల్లి గ్రామానికి చెందిన బాలస పార్టీ కార్యకర్త చిరుమల్ల రాకేశం గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుడు రాకేశంకు భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వం ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి రెండు లక్షల రూపాయల బీమావగల చెక్కును ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలస పార్టీ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, బాలస పార్టీ విజయం వెనకాల ప్రతి బాలస పార్టీ కార్యకర్త కృషి ఎంతోఉందని, కెసిఆర్,బాలస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు కృపితో ప్రతి కార్యకర్తకు పార్టీ పక్షాన ఉపత భీమా కల్పించి, ఆర్థిక భరోసానిస్తున్నారని ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులు భోజనం చేయాలని ఎమ్మెల్యేను కోరగా వారి కోరిక మేరకు కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పుసుగోటి కృష్ణారావు,స్థానిక సర్పంచ్ గగిరంటి మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజన్నరింగారావు,బండ రవిందర్ రెడ్డి, భారాస పార్టీ మండల అధ్యక్షులు పుల వెంకటేష్ గౌడ్,భారాస పార్టీ రాష్ట్ర నాయకులు బండారు అజయ్ కుమార్ గౌడ్,రైతు సమన్వయ సమితి జగిత్యాల జిల్లా సభ్యులు బండవల్లి అంజన్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొద్దు రమేష్, కొత్తూరి స్వామి,లగ్గాల రాజేశం,సోలమన్,కోలాపురం రమేష్,కాయాక రాజు, యూసుఫ్,ఆజయ్ రెడ్డి,రాజ్ పాల్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బారాస నగర అధ్యక్షులుగా హరిశంకర్

కరీంనగర్, జనవరి 8 (యుదార్థవాది) భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుని గా చల్లా హరిశంకర్ నియమితులయ్యారు. కరీంనగర్ లోని బీసీ సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి మీసేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిషనర్ అదేశ మనుసారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్ష నియామక పత్రాన్ని చల్లా హరిశంకర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్,కార్పొరేటర్లు పాల్గొన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్‌రావు చొప్పదవి రామచంద్రం బీసీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో సూతనంగా ఎన్నికైన నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మరియు సూతన కమిటీ సభ్యులను కలిశారు.సూతన కమిటీ సభ్యులను మంత్రి అలవాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేసిన దామోదర ఫౌండేషన్

ధర్మపూరం, జనవరి 8 (యుదార్థవాది) మల్లాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చలికాలం దృష్ట్యాదుప్పట్లు అందజేయాలని కొలుముల దామోదర్ యాదవ్‌కు మల్లాపూర్ గ్రామ సర్పంచ్ గంధం వరలక్ష్మి నారాయణ కెసదా లోతన్న దామోదరయాదవ్ ను ఫోన్ ద్వారా కోరగా వెంటనే స్పందించిఆదివారంరోజున మల్లాపూర్ గ్రామానికి30 వేలరూపాయల విలువగల 51దుప్పట్లు (రగ్గులు) ఫౌండేషన్ సభ్యుల ద్వారా పంపించగా దుప్పట్లపంపిణీ కార్యక్రమంమల్లాపూర్ గ్రామపంచాయితీ ఆవరణలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యాల కరుణాత్రీ బలరాం రెడ్డి,గ్రామ సర్పంచ్ వరలక్ష్మి ఫౌండేషన్ సభ్యులతో కలిసి 51 నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ ముఖ్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి మాట్లాడుతూధర్మపూరం మండలంలో కొలుముల దామోదర్‌యాదవ్ చాలాసేవా కార్యక్రమాలుచేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాచారం అందించగానే మా మల్లాపూర్ గ్రామానికి దుప్పట్లు పంపించినందుకు గ్రామ సర్పంచ్ మరియు తీసుకున్న నిరుపేద కుటుంబలవారు శ్రీ కొలుములదామోదర్ యాదవ్‌కు ధన్యవాదాములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామసర్పంచ్ గంధం వరలక్ష్మినారాయణ,వేల్పుల నాగరాజు,ఆవులలక్ష్మణ్,జేల్ల సంపత్,జంగ మహేందర్, మల్లాపూర్ గ్రామ నాయకులు గంధం రవీందర్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాలానగర్ లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ కృష్ణారావు,కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు

-బాలానగర్, జనవరి 8 (యుదార్థవాది)

కర్నూలు, జనవరి 8 (యుగార్ధవాణి) : కృష్ణాజిల్లా విజయవాడ పట్టణంలో ఈ నెల14 వ తేదీన జరగబోయే రాష్ట్రస్థాయి కాప్ లీగ్ మాటింగ్ బాల్ పోటీల కోసం అదివారం పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బి.క్యాంపు) క్రీడామైదానంలో నిర్వహించిన జిల్లా కాప్ లీగ్ మాటింగ్ బాల్ జట్ల ఎంపికలు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్.సి.పి. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిపోల హనుమంత్ రెడ్డి.క్రీడాకారులను పరిచయం చేసుకొని వలు సూచనలను చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడలు ఆడటం వలన మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం నిత్యం క్రీడలు సాధన చేయాలని తెలిపారు. జిల్లాలో, రాష్ట్రంలో మాటింగ్ బాల్ క్రీడాభివృద్ధికి పరుశ రాములు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని తెలిపారు. ఈ ఎంపికల కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాములు, కర్నూలు జిల్లా మాటింగ్ బాల్ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పరమేశ్వర రెడ్డి, న్యాయాధ్యాయులు సుధాన్ భాష, రమ్మ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

తిరుపతి, జనవరి 8 (యుగార్ధవాణి) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరోజు శివవారు కొవ్వగుంటలో శానసనభ్యు లు భూమన కరుణాకర రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు,స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో మమేకమయ్యారు.స్థానిక ప్రజల వినతులను స్వీకరిస్తూ అప్పటికప్పు అధికారులతో పరిష్కార దిశగా చర్చించారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ స్థానిక కార్పొరేటర్ మునిరామి రెడ్డి,వార్డు అధ్యక్షులు మురళి, రవి చెంగల్రాయులు, నరసింహాలు, గంగయ్య, వెంకటస్వామి, చిన్న, శ్రీనివాసులు, రామచంద్ర ఇతర వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, నవివాలయ సిబ్బంది, యుసిసిల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే మళ్ళీ మోసపోతారు

గొల్ల బాబూరావును అధిక మెజారిటీతో గెలిపించాలి

టిటిడి ఛైర్మన్, సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి పిలుపు



పాయకరావుపేట, జనవరి 8 (యుగార్ధవాణి) : ప్రభుత్వంపై దుష్ప్రచారమొయం చేస్తున్న విష ప్రచారాన్ని రాబోయే ఎన్నికల్లో తిప్పి కొట్టి ఇంటికి సాగనంపాలని టిటిడి ఛైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై సుబ్బారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్,ఎల్లో మీడియా మాయమాటలతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మితే పేదప్రజలు మోసపోయి పథకాలకు దూరమైపోతా రన్నారు. పాయకరావుపేటలో జరిగిన ఆ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రతిపక్ష కుట్రలను తెలియజేసేందుకు,వలంటీర్ వ్యవస్థకు సమాంతరంగా పార్టీ వ్యవస్థకు రూపకల్పన చేశామని తెలియజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతిఇంటికీ ప్రభుత్వంచేకూర్చిన లబ్ధిని వివరించాల న్నారు. పార్టీలో మనస్పర్థలను చక్కన పెట్టి పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే గొల్లబాబూరావును గతంకంటే ఎక్కువమెజారిటీతో గెలిపించా లని కోరారు.పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి రావాలన్నారు.ఉత్తరాంధ్ర పట్టభద్రులుఎమ్మెల్సీ అభ్యర్థి సీతరా జు సుధాకర్ ను రాబోయే ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రోష్ట్రభవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వి. సత్యవతి, ప్రభుత్వ విప్‌కరణం ధర్మశ్రీ, స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, చెంగల వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ దివీసూర్యనారాయణరాజు, పట్టభద్రులుఎమ్మెల్సీఅభ్యర్థినీశంరాజుసుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి జనవరి 08 (యుగార్ధవాణి) : తిరుపతి ల్యాబ్ టెక్నీషన్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను తిరుపతి శానన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ గురించి తేలియాజేసి ల్యాబ్ టెక్నీషన్స్ వృత్తి వైద్య రంగం లో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నవృత్తికి వారికి సరైన గుర్తింపు లేదని విన్నవించుకోగా ఆయన సానుకూలంగా స్పందించి ల్యాబ్ టెక్నీషన్స్ కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినయ్ కుమార్, అధ్యక్షులు సురేంద్రన్ ప్రధాన కార్యదర్శి హరి, సుబ్బుదాము,మనోహర్,సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రోట్ల బలమైన నేతలు కాకరెక్కించింది. అయితే ఆ ఒక్క జిల్లా మాత్రం కేసీఆర్‌కు ఇంకాకొరకరాని కొయ్యగానే నవాబ్ మిగుతోంది. ఉమ్మడి జిల్లాల పరంగా లెక్కలు వేసుకుంటే 9 జిల్లాల్లో ఇన్ని సీట్లు వస్తాయన్న స్పష్టతతో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణకు గుమ్మంగా ఉన్న 9 జిల్లాపై మాత్రం ఇంకా క్లారిటీ రావడం లేదు.జిల్లాల్ పార్టీకి హేమాహేమీలు బలం ఉన్నా వారిలో ఎవరు ఎప్పుడు హ్యాండ్ ఇస్తారో ఎవరెప్పుడు ఎటు దూకుతారో తెలియని అయోమయం గులాబీ దళాన్ని వెంటాడుతోంది.జారీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని ఉప్పల్లరుతున్న బీఆర్ఎస్ కు ఇవ్వుడు అంతగా కలసొచ్చేలు తెచ్చిన 9 జిల్లా ఖమ్మం. ఈసారి ఖమ్మం జిల్లాలో బి ఆర్ ఎస్ సత్తా చాటేనా.? ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.2014 ఎన్నికల్లో ఈ జిల్లాలో ఒక స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్ 2018లోను ఒక స్థానంతోనే సరిపెట్టుకుంది.గత ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ స్థానం నుంచి పువ్వాడ అజయ్ కుమార్ ఒక్కరే బీఆర్ఎస్ తరపున గెలుపొందారు.ఇతర పార్టీల నుంచి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు,ఒక ఖండిపెండెంట్ తనంతతం కాంగ్రెస్‌లో చేరారు.అలా జిల్లాలో పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 8 కి చేరింది. అయితే ఈ లెక్కను చూసి అదంతా పార్టీ బలం అనుకోవడానికి లేదు.ప్రజా ప్రతిధులు పార్టీ మారినంత మాత్రాన వారికి ఓట్లు వేసే గెలిపించిన వారు కూడా ఆ పార్టీ వైపే ఉంటారని అనుకోవడానికి వీళ్లేదు.ప్రజా మోడం ప్రకారం చూస్తే ప్రస్తుతానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కారు పార్టీకి

ఉన్నది ఒక ఎమ్మెల్యేనే.ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న పేలవ రికార్డును ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చెరిపివేసి మెజార్టీ సీట్లను గెలుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది.ఇందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.మంత్రి కేటీఆర్ జిల్లాపై ప్రత్యేకంగా ఫోకస్ చేశారు కూడా.అయితే జిల్లా నేతల మధ్య నెలకొన్న విభేదాలు లక్ష్యానికి ప్రధాన అడ్డంకిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. సీనియర్ లీడర్లు ఎవరికి వారుని దారిలో వారు తెలంగాణలోని ఇతర జిల్లాల్లో ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొని ప్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా తిప్పుకోగలిగే సత్తా ఉన్న బీఆర్ఎస్ కు ఖమ్మం జిల్లాలో మాత్రం అంత ఈజీ కాదు. పోరాటాల భీళ్లగా పేరుగాంచిన ఖమ్మంలో కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉంది. వైయస్సార్ టిపి పేరుతో తెలంగాణలో రాజకీయ ప్రస్థానం మొదలు



పెట్టిన వైఎస్ షర్మిల ఎన్నికల్లో పోటీ చేయకపోయినా ఖమ్మం జిల్లాలో మాత్రం ఆమె ప్రభావం ఎక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.అయితే ఖమ్మం బీఆర్ఎస్ లో ఇప్పుడు అదే లోపించింది.సీనియర్ లీడర్లు ఎవరికి వారుని దారిలో వారు వెళ్లి తుండటం పార్టీని ఇరుకున పెట్టేలా వ్యాఖ్యలు చేస్తుండటం ఎన్నికల ఏడాదిలో గులాబీ దళానికి కలవర పెట్టే అంశమే.జిల్లాలో పార్టీకి సీనియర్ లీడర్ గా ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారంపై అనేక ఊహాగానాలు వస్తున్నాయి. జనవరి 1న అనంచరులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన ఆయన. తేలుస్తారా తేల్చుకోమంటూ అంటూ బీఆర్ఎస్ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు.ప్రతిగా బీఆర్ఎస్ సర్వాధికారి పొంగులేటి భద్రతను తగ్గించింది.ఈ నేపథ్యంలో ఆయన బీజేపీలోకి వెళతారనే ప్రచారం ఊపందుకుంది. పేరున్న నేతల కోసం ఎదురుచూస్తోన్న కమల దళం ఆ సమయం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తోంది.ఇలా జిల్లాలో నేతల తీరును గమనిస్తున్న పొలిటికల్ పిపుణులు ఖమ్మం బీఆర్ఎస్ లో ఐక్యత లోపించిందని స్పష్టం చేస్తున్నారు.మరి బీఆర్ఎస్ అధిష్టానం నేతల మధ్య సమన్వయ పరిష్కరిస్తుందా అనంతక్షణ నేతలు ఐక్యగించి,ప్రాధాన్యం కల్పిస్తుంద లేక వీ మీ దారి మీరు చూసుకోండని వదిలేస్తుంద ? టార్గెట్ 100 సీట్ల సాధనలో భాగంగా ఖమ్మంలోనూ గణనీయమైన స్థానాల్లో విజయం సాధించాల్సిన పరిస్థితుల్లో జిల్లాలో ప్రతికూల పరిస్థితులను గులాబీ బాస్ ఎలా సరిదిద్దుతారనే అంశం ఆసక్తి రేపుతోంది.

పీర్జాదిగూడలో ముగ్గుల పోటీలు

విజేతలకు నగదు బహుమతులు

మేడిపల్లి, జనవరి 8 (యుగార్ధవాణి) అందమైన రంగవల్లులకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వేదికైంది. మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో ఏపీ కన్ స్ట్రక్షన్స్, బారతీ సిమెంట్ నవీరా ఏజెన్సీస్ సౌజన్యంతో అదివారం నిర్వహించిన మెగా ముగ్గుల పోటీ సంక్రాంతి సంబరాలను పీర్జాదిగూడకు ముందుగానే మోసుకువచ్చింది.వేల సంఖ్యలో మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని ఈ క్రమంలోనే అదివారం ఉదయం 9 గంటల నుంచే వేల సంఖ్యలో తరలివచ్చిన మహిళలు ఏక కాలంలో ఒకే వేదికపై సుమారు 2,500 పై చిలుకు ముగ్గులు వేయడంతో తెలుగు బుక్‌ఆఫ్ రికార్డులో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మెగా ముగ్గుల పోటీ-2023కి చోటు లభించింది. మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ డా.సంగిశెట్టి సత్యనారాయణ ప్రజలకు పాదిన పాటలు అకట్టుకున్నాయి. ముగ్గుల పోటీ విజేతల వివరాలలో భాగంగా మొదటి బహుమతిని ఒక్కొక్కరికి రూ.20వేలు బి. శోభ, సిహెచ్. రమ్మిక, కే.వాణికి అందజేశారు. ద్వితీయ బహుమతి విజేతలు ఒక్కొక్కరికి రూ.15వేలు పి. సరిత, .కే. వినిత, టి. సుహిత, తృతీయ బహుమతి విజేతలు ఒక్కొక్కరికి రూ.10వేలు టి.కవిత, ఈ. అర్చిత, ఎం. ప్రీతికి బహుమతులను అందజేశారు. కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి ఐదు వేలుగా నవిత, సిరి, రాజేశ్వరి, పార్వతి, మమత, హారిక, బి.సర్వణ, కే.హారిత, ఏ.హారిక, జి. ఉమాదేవి,ఎం. సస్వన్,పూర్ణిమ కుమారి,బి స్వర్ణలత, స్వాతి,సాయి శ్రీక, శరీష, సుమలత, సరోజ, ప్రవలిక, సుప్రజ, వియంతలక్ష్మి, సహస్ర, ప్రవంతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఘటకేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, కార్పొరేటర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దా.పి.రాంకృష్ణ రావు, ఏసీపీ నరేష్ రెడ్డి, మెడిపల్లి సీఐ రాఘవేందర్‌గిరి, ట్రాఫిక్ సీఐ మక్కాల్ జానీ, బీఆర్ఎస్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ రాకపోతే ఆగమయ్యేవాళ్ళం

- **మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **లిపిడ్డ ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు**

షాద్ నగర్, జనవరి 08 (యుగార్ధవాణి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకపోతే ఆగమయ్యే వాళ్ళమని తెలంగాణ రాష్ట్ర సిద్ధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ దిశగా అదుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. అదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో తన కూతురు కీర్తి శేషరాలు జ్ఞాపకార్థం స్థానిక ప్రభు కన్ స్ట్రక్షన్స్ నేతృత్వంలో 7 వేల ఉద్యోగాలకు సంబంధించి దాదాపు 50 కంపెనీల ప్రతినిధులు వచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగాల కోసం వచ్చిన వందలాది మంది యువతీ, యువకులను ఉద్దేశించి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడారు. నీళ్ళు నిధులు నియామకాల కోసం పిర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని అన్నారు. ఇటీవలే ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లను విడుదల చేసి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అనేక ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ప్రజలకు లభిస్తున్నాయని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో కూడా అనేక ఉపాధి అవకాశాలు యువతీ యువకుల కోసం వెతుక్కుంటూ వస్తున్నాయని అన్నారు. ప్రభు కన్ స్ట్రక్షన్స్ దాదాపు 50 కంపెనీలలో సైగా వేయి వేల ఉద్యోగాలను అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. యువతి యువకులు తమ కుటుంబాలను పోషించుకునేందుకు సరైన ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం ఇక్కడ కల్పించినట్లు తెలిపారు. తమ చదువుకు తగ్గ ఉద్యోగాలు ఇక్కడ లభిస్తాయని అన్నారు. యువతీ యువకులు సమాజానికి ఆదర్శంగా నిలబడాలని తద్వారా తమ కుటుంబాలకు పోషణకు అండగా నిలవాలని సూచించారు. కొంతమంది యువతుల రిచ్‌గొట్టి పెదరాని పట్టించే విధంగా ప్రయత్నిస్తున్నారని వారి కల్లబొల్లి మాటలను నమ్మకూడదని అన్నారు. ఏ ప్రభుత్వము నిరుద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేయలేదని తెలంగాణ రాష్ట్రం వచ్చాక పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేట్ సెక్టార్లలో యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, జడ్పీటిసి తాండ్ర విశాల, ఎంపీపీ ఇరిరేస్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ మంజుల రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు హాజరయ్యారు.

రైతు కుటుంబానికి.. బీమా సొమ్ము అందజేత

చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

బోయినపల్లి, జనవరి 8 (యుగార్ధవాణి) : చొప్పదండి నియోజక వర్గంలోని కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన బుర్ర గంగయ్య అనే రైతు అనారోగ్యంతో ఇటీవలే మరణించగా అదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి ఇంటికి వెళ్లి రూ. ఐదు లక్షల బిలువగల ప్రొసీడింగ్ కాపీని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు బీమాపథకాన్ని అమలుచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,రైతు అనివార్య కారణాల వల్ల మరణిస్తే,వారి కుటుంబ సభ్యులకు రైతు బీమా పథకం ఒక ఆర్థిక భరోసా అని,రైతు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పెద్దపీట వేసి రైతు సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు వుమగోటి కృష్ణారావు,స్థానిక సర్పంచ్ గరిగంటి మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ మేనేని సారంపల్లిగంగారావు,మండ రదిందర్ రెడ్డి, భారాస పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,భారాస పార్టీ రాష్ట్ర నాయకులు బందారపు అజయ్ కుమార్ గౌడ్,రైతు సమన్వయ సమితి జగిత్యాల జిల్లా సభ్యులు బండపల్లి అంజన్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొద్దు రదేవ్,కొత్తూరి స్వామి,ల్యాగల రాజేశం, సోలంపాన్, కోలూపురం రదేవ్,కాయాత రాజు, యూసుఫ్,అజయ్ రెడ్డి,రాజ్ పాల్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలినేని ఆధ్వర్యంలో.. వైఎస్సార్ కాంగ్రెస్ సమీక్షా సమావేశం

తిరుపతి, జనవరి 8 (యుగార్ధవాణి) : సూళూరుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నాయుడుపేట కే.ఏం.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో శానసనభ్యులు సంజీవయ్య మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ని, ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలు మనసు చూరగొన్నారని అన్నారు. ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలన్నా, సంతోష జీవనం గడపాలన్నా మళ్ళీ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన అవసరంఎంతని తెలియజేసారు. గతంలో 2014,19లో జరిగినవ్రిక్షలలో సూళూరుపేట నియోజక వర్గంలో కష్టపడి పని చేసి మంచి మెజారిటీ అందించారని, రాబోయే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కలుసుకట్టుగా పోరాడి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొని సంక్షేమ ప్రభుత్వాన్ని నిలబెట్టుకొందామని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పిలుపునిచ్చారు. బలంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో కూడా కార్యకర్తలు కష్టాన్ను కుల కతనరంగంలో రిగాలని ముఖలవ్వాలని అవకాశం ఉన్న మేరకు పార్టీ ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పిస్తుందని అందరం ఏకతాభిప్రా నడవాలని కార్యకర్తలకి అందగా ఉంటామని తెలియజేసారు. మేనిఫెస్టోలోని హామీలలో 90% నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహనరెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సూళూరుపేట శానసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సిలింగ్

దేవరుప్పుల, జనవరి 7 (యుగార్ధవాణి) దేవరుప్పుల మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లకు మండల దేవరుప్పుల ఎస్సై ఎం.రమేష్ నాయక్ అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో నడిపే వ్యక్తులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఆటో కి ఫ్యాబ్‌లిట్ ఇయ్యారెస్సి, పొల్యూషన్, ఫిట్‌నెస్ ఇతర సర్టిఫికెట్లు కలిగి ఉండాలని ఆటో నడిపే వ్యక్తులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఆటో నడిపే వ్యక్తులు ఆటోలో ప్రయాణించే వ్యక్తులతో గౌరవంగా మెలగాలి వారితో ఎటువంటి గొడవలకు తావివ్వరాదని మాట్లాడాలని ఆటో డ్రైవర్లు ఎవరికి వారుగా వారికి కేటాయించబడిన అద్దా ప్రదేశంలో మాత్రమే ఉంది క్రమశిక్షణతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఆటోలను రోడ్డు పక్కన నిలుపుకోవాలని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ఆటో కి కుడివైపు నుండి ప్రయాణికులు ఎక్కకుండా, దిగకుండా ఉండేవిధంగా ఐరన్ పట్టిని బిగించుకోవాలని ఆటోలో మ్యూజిక్ సిస్టం, లార్డ్ స్పీకర్లు టేప్ రికార్డర్లు వంటివి వినియోగించరాదు ఆటో నడిపే వ్యక్తి పోలీస్ స్టేషన్, స్థానిక నభ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్లు విధిగా తమ దగ్గర ఉంచుకొని ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక ఎస్సైకి తప్పకుండా తెలియజేయాలని ఆటో డ్రైవర్లు వారి వారి ఆటోలు ఎక్కువ్యక్తు గర్తుతెలియని లేదా అనుమానం కలిగిన వ్యక్తులు లేదా గ్రామంలో కొత్తగా వచ్చే వ్యక్తులను గమనించి వారు ఎవరు ఏవైనా నేరం చేయడానికి వచ్చారా లేదా నేర ప్రవర్తన కలిగి ఉన్నారా అనే విషయాలను వారికి తెలిసినట్లైతే వెంటనే స్థానిక పోలీస్ వారికి తెలియజేయాలని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుట నేరం విద్యార్థులు, వ్యవసాయ కూలీలను తమకు ఇష్టం వచ్చినట్లుగా ఆటోలో ఎక్కించుకొని పోతున్నట్లుగా పోలీస్ శాఖ దృష్టికి రావడం, నిబంధనలను ఉల్లంఘించి ఆటోలు నడుపుతున్న వ్యక్తులను ఆటోలను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత ఆటోను కూడా సీజ్ చేయడం జరుగుతుంది. ఈ సూచనలు, జాగ్రత్తలను ఆటో యూనియన్ నాయకులు అందరి ఆటో డ్రైవర్లకు తెలియజేస్తూ వారిని సక్రమ్రతంతో ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులుగా వారిపై ఉంటుందని తెలియజేస్తూ పోలీస్ శాఖ ప్రజల రక్షణకై సంక్షేమానికై ఎల్లవ్వుడూ అన్ని విధాల పాటు పడుతుందని ఈ సూచనలు పలహారాలు తప్పకుండా ఆటో డ్రైవర్లు పాటించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చాలని కోరుకుంటూ అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి

కార్యక్రమంలో పాల్గొన్న హిందీ సేవా భారతి రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు

ఇల్లందు జనవరి 8 (యదార్థవాది) అనిశెట్టిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి మాలదారుల ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి మాలదారులు, వారి కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.దీంతో ఆలయంలో ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా హిందీ సేవా భారతి రాష్ట్ర అధ్యక్షులు భూక్య రాంబాబు ఇరుముడితో శబరిమల యాత్రకు బయలు దేరిన అయ్యప్ప మాలదారుల ఆశీస్సులు పొందారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు ఆయన తెలిపారు.అంతేకాక ఇరుముడులతో శబరిమలై బయలు దేరుతున్న అయ్యప్ప మాలదారులు క్షేమంగా వెళ్ళి యాత్రను విజయవంతంగా ముగించుకొని రావాలని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం : మిద్దేల

రాజేంద్రనగర్ జనవరి 8 (యదార్థవాది) రాజేంద్రనగర్ సర్కిల్ అత్తపూర్ లోని న్యూ హోప్ హియరింగ్ క్లినిక్ డెక్కన్ విజన్ ఐ కేర్ వారి రెండవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మిద్దేల సురేష్ రెడ్డి సురేందర్ రెడ్డిలు చెప్పారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ న్యూ హోప్ హియరింగ్ క్లినిక్ డెక్కన్ విజన్ ఐ కేర్ క్లాసి ఐ ఆప్టిక్స్ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మెగా వైద్య శిబిరానికి హైదర్ గూడ ప్రాంత ప్రజలు హాజరై ఉచితంగా హియరింగ్ టెస్ట్ హియరింగ్ ఎయిడ్ ట్రయిల్ పిట్టింగ్ స్పీచ్ రెరఫీ ఆకుపేషనల్ రెరఫీ కంటి పరీక్ష బిపి ఈసిజి జనరల్ ఫీజిషియన్ పరీక్షలు నిర్వహించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.సందీప్ డా.వికాస్ ఆప్టోమెట్రిస్ట్ సూఫీయాన్ అబ్రార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతల సమావేశం

రాజేంద్రనగర్ జనవరి 8 (యదార్థవాది) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ నెల 26 నుండి హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రతి మండలం ప్రతి గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనను అక్రమాలను రాష్ట్ర ప్రజల గడప గడపకు వెళ్లి తెలియజేసే విధంగా కృషి చేయాలని చర్చించడం జరిగిందని రాజేంద్రనగర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వివరించాలని సూచించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతోనే పజలకు సమన్యాయం చేకూరుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు దక్కవని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బోర్రాను సన్మానించిన ఎమ్మార్పీఎస్

రాజేంద్రనగర్ జనవరి 8 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ దానిలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు రాష్ట్ర కమిటీలో పీసీసీ ప్రధానకార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకత్వం హర్షంవ్యక్తం చేసింది.ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నేతలు బోర్ర జ్ఞానేశ్వర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ రాష్ట్ర నాయకులు కేసారం శంకర్ రావుమాదిగ మంగళవారం రత్నం మాదిగ జిల్లా నాయకులు కట్టజగన్ మాదిగ పుట్ల గారి గణేష్ మాదిగ నాన్నగారి రామచంద్ర మాదిగ రాచమల్ల చిట్టిబాబు మాదిగ యాదయ్య తదితరులు ఉన్నారు.

పర్యావరణానికి విఘాతంలా...

చెట్ల కొమ్మల కత్తిరింపు

ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిమాండ్

చిక్కడపల్లి జనవరి 8 (యదార్థవాది) చెట్ల కొమ్మల కత్తరింపు పేరుతో అధికారులు పర్యావరణ విధ్వంసం సృష్టిస్తున్నారని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. నగరంలో ఇటీవల అర్బన్ ఫారెస్ట్ అధికారులు కొమ్మల కత్తరింపు పేరుతో పచ్చని చెట్లను ఏలాంటి విధి విధానాలు పాటించకుండా నరికివేస్తున్నారని కౌన్సిల్ ఆవేదన వ్యక్తం చేసింది. అనేక చోట్ల చెట్లను అడ్డంగా నరికిన ఘటనలు పెద్ద స్థాయిలోకనిపించాయని పేర్కొంది. కౌన్సిల్ గౌరవాధ్యక్షులు వుప్పల వెంకటేష్ గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సీహీచ్. రంగయ్య ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభ ముందు ఒక భారీ చెట్టు నరికివేతకు గురైందని వారు పేర్కొన్నారు. "వాల్ట యాక్టు" అమల్లో ఉన్నా, పూర్తిగా ప్రభుత్వ స్థలం (రోడ్డు)పై ఉన్న ఈ చెట్టు నరికివేతకు గురికావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. చెట్టు నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజులు క్రితం నల్లకుంట 17 వ వీధిలో కొమ్మలు కత్తరింపు పేరుతో అధికారులు ఒక చెట్టు కాండం మాత్రమే మిగిల్చారని అన్నారు. కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలు మాత్రమే తొలగించాల్సిన కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చెట్టు మోడువారిందన్నారు. ఈ రెండు ఘటనలు అత్యంత తీవ్రమైన నేరాలుగా వారు పేర్కొన్నారు. మానవాళికి ఆయువు పోసే చెట్టు పట్ల అధికారులకు ఈ విధమైన నిర్లక్ష్యం తగదని వారు హితవు పలికారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వము కోట్లు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో పచ్చదనం పెంచుతుంటే అధికారులు కొమ్మల పేరుతో ఆ పచ్చదనాన్ని తుంచుతున్నారని వాపోయారు. చెట్ల మనుగడ పట్ల ఉదాసీన వైఖరి అవలంబించే ఈ విధానంపై తమ సంస్థ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు.

కార్మికుల పక్షపాతి వెంకట్రావు

•తెలంగాణ బోగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఇల్లందు జనవరి 8 (యదార్థవాది) తెలంగాణ బోగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు జన్మదిన వేడుకలను టిబిజికెఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతి,సింగరేణి కాలరీస్ లో కార్మికుల పక్షాన పోరాటాలు చేసి కార్మికులకు,ఉద్యోగులకు అనేక డిమాండ్లను సాధించిపెట్టి, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ, 50 సంవత్సరాలుగా సింగరేణి కార్మికులకు తన జీవితాన్ని అంకితం చేసి వారికి సేవలందిస్తున్న గొప్ప వ్యక్తి వెంకట్రావు అని కొనియాడారు.ఆయన నాయకత్వంలో ప్రస్తుతం కార్మిక వర్గానికి మరెన్నో హక్కులు సాధించాల్సిన అవసరం ఉందని,ప్రైవేటీకరణను అడ్డుకోవలసిన అవసరం ఉందని,అలాగే 40 సంవత్సరాల వయోపరిమితి పెంపు,పేరు మార్పిడి సమస్యలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.వెంకట్రావు నాయకత్వంలో గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో అనేక హక్కులు సాధించామని, ముఖ్యంగా కారుణ్య నియామకం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోటిరెడ్డి, జె.వెంకటేశ్వర్లు,చంద్ర వెంకటేశ్వర్లు, ఎస్సిఎస్ఎస్ రాజు,భూక్య నాగేశ్వరరావు, దరియాసింగ్,హరీసింగ్, శ్రీనివాసరెడ్డి మంగపతిరావు, ఫరీద్, జాఫర్, యాదగిరి, మోయిన్, శ్రీకాంత్, అశోక్, అజీజ్, సతీష్, వేణు కూమార్, భద్రయ్య, రాంబాబు, బుచ్చిరెడ్డి చంద్రశేఖర్, మాధవ్, ఆనంద్, రమేష్ బాబు వెంకటేశ్వర్లు ,రాజ్ కుమార్, రాంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల భూ కబ్జాలను అరికట్టండి

ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

హనుమకొండ జనవరి 8 (యదార్థవాది) భీమారం దళిత బహుజన ప్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సంఘీ ఎలేందర్ భూ బాధితులతో కలిసి కబ్జా కు గురైన భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం శివారు సర్వే నెంబర్ 72/ఏ, 74/A , 74/బి లో ఇంద్రాక్షి బసవయ్యకి ఒక ఎకరం 20 గుంటల భూమి కలదు దీనికి వారసుడైన ఇంద్రక్ష రమేష్ ఎటువంటి విక్రయాలు జరుపకున్న,అక్రమంగా చందుపట్ల శరత్ రెడ్డి తన పలుకుబడి,అండ బలాన్ని ఉపయోగించి, ఇట్టి భూమిని నాన్ లేటెట్ కింద రిజిస్ట్రేషన్లు చేపించడం జరిగిందని ఇంద్రక్ష రమేష్ భూమిని అన్యాయంగా అక్రమంగా కాజేసిన చందుపట్ల శరత్ రెడ్డి పై చట్ట రిత్యా చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబానికి చెందిన భూమిని బాధిత కుటుంబానికి చెందే విధంగా జిల్లా కలెక్టర్ హనస్పర్తి తహాసిల్దార్ లు వెంటనే స్పందించి భూ కబ్జాదారుడైన చందుపట్ల శరత్ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని చుంచు రాజేందర్, సంఘి ఎలెందర్ కోరారు. ఈ కార్యక్రమంలో యాకూబ్,సరేష్ రాజు,చారి భూ బాధితులు పాల్గొన్నారు.

కురుమ సంఘంలో ముగ్గుల పోటీలు

ఈ నెల 22వ తేదీన జరిగే మహిళా సాధికారక సదస్సు కరపత్రం ఆవిష్కరణ

ఉప్పల్ జనవరి 8 (యదార్థవాది) నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని న్యూ శాంతినగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ లోని శాంతినగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో 16 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల రంగులతో ముగ్గులు వేశారు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలు ముగ్గులను ఎంపిక చేశారు. అదే విధంగా 22వ తేదీ ఆదివారం ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ కురుమ బస్తీలో కురుమ మహిళ సాధికారిక సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఉప్పల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు గొరిగే మల్లేష్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి రేవు కృష్ణయ్య కురుమ, ఉప్పల్ జోన్ అధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, ఉప్పల్ జోన్ ఉపాధ్యక్షులు బెల్లం గట్టయ్య కురుమ, ఉపాధ్యక్షులు చౌదర్పల్లి పర్వతాలు కురుమ, ఉప్పల్ జోన్ ప్రధాన కార్యదర్శి గొరిగే బలయ్య కురుమ, బర్రు కృష్ణ కురుమ, మోతే నరసింహ కురుమ, బందారి మంజుల కురుమ, ముత్యం గారి లత కురుమ, సోమ బాలమణి కురుమ బండ లక్ష్మయ్య కుర్మ బొమ్మల శ్రీశైలం కురుమ తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 22వ తేదీన మల్లాపూర్ లో జరిగే మహిళా సాధికారత సదస్సులో బహుమతులు ప్రధానం చేస్తారని కురుమ సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుల సమావేశం

కొండపాక జనవరి 08 (యదార్థవాది) కొండపాక మండలంలోని ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశం జరిగింది. అధికార పార్టీ అధ్యక్షులుగా ఉన్న మమ్ములను మాకు కళ్యాణ లక్షి , షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాల పంపిణీ తోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేసే సమయంలో కనీస సమాచారం ఏ విషయంలో కూడా ఇవ్వకుండా పార్టీకి నష్టం చేకూర్చే కార్యక్రమాలు చేస్తూ కనీస గౌరవం ఇవ్వడం లేదని క్షేత్రస్థాయిలో పనిచేసే గ్రామ శాఖ అధ్యక్షుల పలు అంశాల పై చర్చించుకోవడం జరిగింది. పార్టీ బీఫామ్ మీద గెలిచి పార్టీని, పార్టీ నాయకులను విస్మరిస్తున్న వారిపై మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. త్వరలో పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేయడానికి మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ హామీ ఇవ్వడం జరిగింది.

ఉప్పల్ లో జన సైనికుల సమావేశం

ఉప్పల్ జనవరి 8 (యదార్థవాది) ఉప్పల్ నియోజకవర్గ ప్రణాళికా సమావేశం సాయి కిరణ్ రెడ్డి, నిహారిక నాయుడుల ఆధ్వర్యంలో ఉప్పల్ కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ , పర్యవేక్షణా బృందం విచ్చేశారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున జనసైనికులు, వీరమహిళలు విచ్చేసి సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ఏ.ఎస్. రావు నగర్ నాయకులు భారత్ , మోహన్ చర్లపల్లి డివిజన్ నాయకులు శివ కార్తిక్, దేవేందర్ , నాగరాజు, వంశీ, రమేష్ హెచ్. బి. కాలనీ డివిజన్ నాయకులు స్వామి నాయుడు, కొల్లు నరేష్ నాచారం డివిజన్ నాయకులు రామకృష్ణ , మధు, సోమేష్ ఉప్పల్ డివిజన్ నాయకులు సిద్దు, రామాంతపూర్ డివిజన్ నాయకులు నగేష్, సంతోష్ , మదన్, టింకు ఉప్పల్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సింహాద్రి వారి పూర్తి సహకారం అందించి సభను విజయవంతం చేశారు.

చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ఎమ్మెల్యే

ఉప్పల్, జనవరి 8 (యదార్థవాది) ఉప్పల్ శిల్పారామంలో నెల నెల కళా ధారణ కర్ణాటక సంగితం కూచిపూడి నాట్య ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సాయి జన శేఖర్, కోరపక అంజి, రఫిక్, నాట్య రత్న రమణి సిద్ధి, రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి, శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ శివపార్వతి, గాయత్రి స్కూల్ ఆఫ్ డాన్స్ అకాడమీ, జ్యోతి శేఖర్, కూచిపూడి నృత్య కళాకారులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యవేదిక ఆధ్వర్యంలో

పాదయాత్ర

అంబర్ పేట్ జనవరి 8 (యదార్థవాది) కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బీమ్ రావు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. అంబర్ పేట్ గాంధీ బొమ్మ చౌరస్తా నుండి శ్రీ రమణ థియేటర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ నాయకులు మహేష్ మహారాజ్, బోయ వెంకట రమణ రాజేందర్, శివకుమార్ సోమరాజు రాజు సత్యనారాయణ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల బాగు కోసం కంకణం కట్టుకున్న జగన్

విశాఖపట్నం జనవరి 8 (యదార్థవాది) 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఏం అభివృద్ధి జరిగింది. పేదోడు మరింత పేదగా మారుతుండగా ఉన్నవాడు మరిన్ని ఆస్తులు సంపాదిస్తున్నాడు. సమానత్వం మచ్చుకైనా లేదు కార్పొరేట్ సంస్థలు వ్యక్తులకు ప్రభుత్వ ఆస్తులు కట్టబెడుతూ దేశ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న పార్టీలకు చెక్ పెట్టాలంటే ప్రత్యన్నాయం కావాలి. ఆశ క్రికేవలం సీఎం జగన్ను మాత్రమే ఉందని ఎమ్మెల్యే చిట్టి పాల్గున అన్నారు. ఆదివారం హుకుంపేట మండలంలోని సచివాలయం పరిధి జంగం పుట్టు దుర్గం గాలిపాడు చీకటిపుట్ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గున 130 గడపలను సందర్శించి జగన్ ప్రభుత్వం మూడున్నర ఏళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసాధ్యం అనుకున్న స్వరాష్ట్ర ఆకాంక్షను సీఎం జగన్మోహన్ సుసాధ్యం చేశారని సంక్షేమ పథకాలు అమలు దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపారని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో మరోసారి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.